డిసెంబర్ 2014 వరకు పెండింగ్ ఉన్నటువంటి హౌసింగ్ బిల్లులన్నింటిని చెల్లిస్తామని చెప్పారు. మా ఖమ్మం జిల్లాలో కూడా కొన్ని పెండింగ్ బిల్లులను చెల్లించడం జరిగింది. కానీ, ఇంకా కూడా పెండింగ్‌లో ఉన్నటువంటి బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం ఒక ఆలోచన చేయాలని కోరుతున్నాను. (మైక్ కట్ చేయడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్ః ఇతర గౌరవ సభ్యులు చేసిన సూచనలే మీ ప్రసంగంలో చాలా వరకు రిపీట్ అవుతున్నాయి. వెంకటేశ్వర్లు గారు మీరు ఒక నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ పాయం వెంకటేశ్వర్లుః అదే విధంగా 'కేజీ టూ పీజీ' విద్యా విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. కానీ, ఇప్పటికే ఒక విద్యా సంవత్సరం గడిచిపోయింది. కావున, వచ్చే విద్యా సంవత్సరం నుంచైన ఈ 'కేజీ టూ పీజీ' విద్యా విధానాన్ని ఏవిధంగా, ఎవరికి, అమలు చేస్తారో, ఏ రకమైన ప్రణాళికలు తీసుకుంటున్నారో తెలుపాలని కోరుతున్నాను. 'ఫీజు రియింబర్స్‌మెంట్' విషయంలో కూడా సరైన స్పష్టత లేనందున విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున, ఈ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. 'రైతు రుణ మాఫీ' విషయంలో ప్రభుత్వం చక్కని నిర్ణయం తీసుకొని మొదటి విడతగా 25శాతం రుణాలను చెల్లించడం జరిగింది. వ్యవసాయ శాఖ మంత్రి గారు రైతులందరకు చెల్లించామని చెప్పినప్పటికి కొన్ని బ్యాంకుల అధికారులకు, రెవిన్యూ అధికారులకు సరైన అవగాహన లేక రైతులను ఆధార్ కార్డు, పహాణి నకలు కావాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కావున, ఈ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి పూర్తి స్థాయిలో మొదటి విడత రుణ మాఫీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. గవర్నరు గారి బడ్జెట్ ప్రసంగంలో పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన అంశం ప్రస్థావనకు రాలేదు. గౌరవ ముఖ్యమంత్రి బంగారు తెలంగాణను నిర్మించుకుందామని చెబుతున్న సందర్భంలో పెండింగ్ ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులు కూడా చాలా అవసరం. ఖమ్మం జిల్లా విషయంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన దుమ్ముగూడెం రాజీవ్ సాగర్, దుమ్ముగూడెం ఇంధిరాసాగర్ ప్రాజెక్టులు కూడా పెండింగ్ ఉన్నాయి. ఆ ప్రాజెక్టుల విషయంలో ఒక ఆలోచన చేసి ఖమ్మం జిల్లా సమగ్రాభివృ ద్ధి కొరకు కృషి చేయాలని కోరుతున్నాను. కిన్నెర సాని ఎడమ కాలువ ప్రాజెక్టు పనులు పూర్తిగా కాకుండా మధ్యలోనే ఆగిపోయాయి. పులుసువంక ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు చేపట్టి, పెనుగొండ ఏజెన్సీ ప్రాంతంలోని 10వేల ఎకరాల చివరి భూములకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణ విషయంలో 'మిషన్ కాకతీయ' పథకాన్ని ప్రారంభించింది. 20వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో ఉన్నటువంటి 46వేల చెరువుల్లో ప్రతి సంవత్సరం 9వేల చెరువుల చొప్పున 5 సంవత్సరాల్లో మొత్తం చెరువులను పునరుద్ధరణ చేస్తామని చెప్పడం జరిగింది. 9306 చెరువులను పునరుద్ధరణ చేస్తామని గౌరవ మంత్రి గారు గత బడ్జెట్ సమావేశాల్లో చెప్పడం జరిగింది. ఈ మధ్య కాలంలో 'మిషన్ కాకతీయ' కు నిధులు కేటాయించారనే విషయాన్ని వార్తపత్రికల్లో చూడటం జరిగింది. ఈ విషయంలో ఇప్పటివరకు ఎన్ని చెరువుల పనులు పూర్తయ్యాయని, వివిధ పనులు ఏఏ దశల్లో ఉన్నాయో తెలుపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతి ఇంటికి మంచి నీళ్లను అందించి దిశగా ప్రభుత్వం అద్భుతమైన 'వాటర్ గ్రిడ్' పథకాన్ని తీసుకువచ్చింది. అయినప్పటికి, ఈ పథకం పూర్తవడానికి సంవత్సరాల కాలం పడుతున్నందున ఈ ఎండకాలంలో భూగర్భ జలాలు తగ్గడం వల్ల ఉండే మంచి నీటి ఎద్దడిని నివారించేందుకు గాను అదనంగా నిధులను, సిబ్బందిని కేటాయించి నీటి ఎద్దడి నివారణకై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైద్యం విషయంలో గాంధీ, ఉస్మానియ హాస్పిటల్స్‌లో రోగులు సరైన వైద్యం అందక నరకయాతన పడుతున్నారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్ మొదలైన హాస్పిటల్స్‌కు రాష్ట్రనలుమూలల నుండి కూడా రోగులు వైద్యానికి వస్తున్నటువంటి సందర్భంలో ఈ వైద్యశాలలకు అదనపు నిధులను, అదనపు సిబ్బందిని, వైద్య పరికరాలను సమకూర్చాలని, అదేవిధంగా పి.హెచ్.సి. ల్లో కూడా సరైన నిధులను, డాక్టర్లను, మందులను, క్వార్టర్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైఎస్.ఆర్.సి.పి పార్టి తరుపున గవర్నరు గారి ప్రసంగం మీద మాట్లాడాటానికి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Now, reply by the Hon'ble Chief Minister.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావుః అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదములు తెలియచేయడానికి ప్రవేశన పెట్టిన తీర్మానంలో ఆరూరు రమేష్ గారు, శ్రీమతి సునీత గారు, ప్రధాన ప్రతిపక్షం నుంచి గౌరవనీయులైన జీవన్ రెడ్డి గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు , బిజెపి పార్టీ శాసనసభ పక్షనాయకులు డా.కె.లక్ష్మణ్ గారు , రవీంద్ర కుమార్ గారు, సున్నం రాజయ్య గారు మరియు చివరగా పాయం వెంకటేశ్వర్లు గార్లు పాల్గొని తమ తమ సూచనలను, విమర్శలను తెలియజేసినందుకు వారందరికి కూడా నేను ధన్యవాదములు తెలియజేస్తున్నాను. గతంలో 69 ఉద్యమం జరిగిన సమయంలో

చేసిన ప్రసంగాలు, వాదనలు, తనదనంతర కాలంలో వెలువడిన కరపత్రాలు, పుస్తకాలు, చర్చాగోష్టులు మొదలైనవన్నీ, ఈ దఫా జరిగిన 15 సంవత్సరాల తెలంగాణ ఉద్యమంలో కాలంలో తెలంగాణ వాదులు, నేను చెబుతూ వచ్చిన మాట వంద శాతం నిజమని ధృవీకరించబడింది. 14వ ఆర్థిక సంఘం తన తీర్పును వెలువరించే సమయంలో ఆ ధృవీకరణను చేసింది. ఈ దేశంలో మిగులు రాష్ట్రాలు కేవలం రెండు మాత్రమే ఉన్నాయి. ప్రథమ స్థానంలో గుజరాత్, రెండో స్థానంలో తెలంగాణ ఉన్నాయని చెప్పడం జరిగింది. గత 15 సంవత్సరాలుగా మేము చేసిన వాదన, తెలంగాణ నిధులు ఆంధ్ర ప్రాంతానికి దోపిడి అవుతున్నాయని చెప్పిన విషయం అక్షర సత్యంగా రుజువైనదని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం మనకు వస్తే ఖచ్చితంగా ధనిక రాష్ట్రంగా అవుతామని కలలు కన్నాం. ఈ రోజు నిజంగానే దేశంలోని రెండు అగ్రశ్రేణి రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఒక సర్‌ప్లస్ రాష్ట్రంగా, ధనిక రాష్ట్రంగా ఉన్నది. తెలంగాణ వాదులు చేసిన వాదన నిజమని ఈ రోజు ప్రపంచం యావత్తు హర్షిస్తున్నందుకు నేను చాలా గర్వపడుతున్నాను. తరువాతి సమయంలో ఆర్థిక మంత్రి గారు ఈ విషయాలను వివరంగా చెబుతారు. మొదటగా తెలంగాణలో పర్‌క్యాపిటా ఇన్‌కమ్ 1,03,889 రూపాయలు. ఆల్ ఇండియా ఏవరేజ్ 74,920 రూపాయలుగా ఉంది. Our per capita income today is definitely above the national average. ఇందులో ఎటువంటి అనుమానం లేదు. ఈ విషయాన్ని 14 ఆర్థిక సంఘం గుర్తించింది. గుజరాత్ పర్‌క్యాపిటా ఇన్‌కమ్ 1,40,000 రూపాయలుగా ఉంది. గుజరాత్ ప్రథమ స్థానంలో, తెలంగాణ ద్వితీయ స్థానంలో ఉంది. ఆ విధంగా మనం చేసిన వాదన వంద శాతం నిజమని తేలినందుకు నేను సంతోషిస్తున్నాను. ఈ సందర్భంగా తెలంగాణ వాదులను, తెలంగాణ ఉద్యమకారులను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. ఆ తరువాత ఫైనాన్స్ కమిషన్ మనకు కొంత డెవల్యూషన్ పెంచడం జరిగింది. Akbaruddin Owaisi Saheb has said that the 14th Finance Commission has done great injustice to our state. మనకు మామూలుగా వచ్చే డెవల్యూషన్ కంటే 3,000 కోట్లు పెరిగింది. ఆ విధంగా 5 సంవత్సరాలకు గాను 15,000 కోట్లుగా డెవల్యూషన్ పెరుగుతుంది. మనకు ఏమీ ఇవ్వలేదన్నది సత్యం కాదు. వచ్చే దాంట్లో కొంత వచ్చింది. ఫైనాన్స్ కమిషన్ 11 లోటు రాష్ట్రాలను గుర్తించింది. ఆ రాష్ట్రాల్లో లోటును తగ్గించుకునే విధంగా ఆ రాష్ట్రాలకు కొంత వెసులుబాటు ఇచ్చారు. సహజంగా ఆ స్థానంలో ఎవరున్న ఆ విధంగానే చేస్తారు. మన ఇంట్లో ఎవరన్న ఒకరు పల్చగా ఉంటే ఏవిధంగా ఒక ముద్ద వాళ్లకు ఎక్కువగా పెడతామో, ఆ విధంగా వాళ్లు బలపడాలని చూస్తామో, ఆ పనిని కేంద్ర ప్రభుత్వం, ఫైనాన్స్ సంఘం, కేంద్ర ప్రభుత్వం ఆ స్ట్రాటజీలోకి పోతాయి. అదే విధంగా అక్బరుద్దీన్ గారు చెప్పిన ఒక విషయం కరెక్ట్. కేంద్ర ప్రభుత్వం అధికారం వాళ్ల చేతుల్లో ఉన్నదని వాళ్లు FRBM ను 3.5గా పెట్టుకొని మనకు మాత్రం 3.0 గా పెట్టారు. ఆ విషయంలో నేను ఫైన్సాన్ మినిస్టర్, ప్రధాన మంత్రిగారితో సంప్రదించిన సందర్భంలో వారు కూడా పాజిటీవ్ స్పందించారు. ఈ దఫా వరల వెళ్లినప్పుడు దానిని సాధించుకుంటాము. గతంలో ఉన్నటువంటి ప్లానింగ్ కమిషన్ కేంద్ర ప్రభుత్వ సంస్థగా ఉండేది. కానీ, నేడు ఉన్నటువంటి ' నీతి ఆయోగ్' లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు మెంబర్లుగా ఉన్నారు. 'నీతి ఆయోగ్ 'లో మనం కూడా మెంబర్‌గా ఉన్నాము. మన వాయిస్‌ను అక్కడ కూడా వినిపిస్తాం. మనకు కూడా FRBM ను 3.5గా పెంచవల్సిన అవసరమున్నది. 'నీతి ఆయోగ్' ఉపాధ్యక్షులు **పనగాడియా గారు**, ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా దానికి అంగీకరించారు. ఖచ్చితంగా దానిని సాధిస్తామని అనుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో, ఆ రోజు ఉన్న లెక్కల ప్రకారం మనకు 11వేల కోట్ల రూపాయల FRBM ను ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరానికి 3,000కోట్ల రూపాయలను పెంచగా FRBM 14,000కోట్ల రూపాయలుగా ఉన్నది. FRBM ను 0.5 శాతాన్ని సాధించుకుంటే మరొక 2.5 నుండి 3వేల కోట్ల రూపాయల వరకు FRBM ను పెంచుకునే అవకాశం ఉంది. మన FRBM కూడా16వేల కోట్ల పైచిలుకుగానే పెంచుకునే అవకాశమున్నది. ఈ లెక్కలన్ని వేసుకున్న తరువాత బడ్జెట్ ప్రసంగంలోనూ, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదములు తెలిపే తీర్మానంలోనూ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పడం జరిగింది. వాస్తవానికి ఆ రోజు మన పరిస్థితి ఏమిటనే విషయం మనకే తెలువదు. తరువాత బడ్జెట్ సమయం వచ్చేనాటికి పకడ్బందీగా చేసుకోవచ్చని చెప్పాను. ఆనాడు 13 ఫైనాన్స్ కమిషన్ డెవల్యూషన్ ప్రాసెస్, FRBM ప్రాసెస్ చివరి దశలో ఉండేది. 14 కమిషన్ అపాయింట్ అయ్యి, వారు దేశం మొత్తం పర్యటించే సందర్భంలో ఉన్నారు. వాళ్ల యొక్క నిర్ణయం వెలువడాల్సిన అవసరం ఉన్నది. వాళ్లు ఏమి చెబుతారో మనకు తెలియదు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. కావున, రిజిస్ట్రేషన్స్ తగ్గుతాయ? రెవిన్యూ తగ్గుతదా, కమర్షియల్, సేల్స్ టాక్స్ ఏవిధంగా ఉంటాయనేది ఊహలు, అంచనాలే కాని వాస్తవాలు లేవు. మన బడ్జెట్ రూపకల్పనకు కూడా రెండు సంవత్సరాల బేస్, అనుభవం ఉన్నట్లయితే దానికనుగుణంగా ఇంక్రిమెంటల్ బడ్జెట్‌ను చేసుకుంటాము. ఆదాయాన్ని ఏవిధంగా పెంచుకోవాలనేది చేసుకుంటారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. రాష్ట్రపతి

పాలనలో ఓటాన్ అకౌంట్ పెట్టుకున్న తరువాత మనం రావడం జరిగింది. ఆ తరువాత మనకున్న అన్ని అవకాశాలను ఉపయోగించుకొని ఆలస్యంగా నవంబర్ మాసంలో బడ్జెట్‌ను పెట్టుకోవడం జరిగింది. కరీంనగర్ ముద్దు బిడ్డ, గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త ప్రొ. జి.ఆర్.రెడ్డి గారు. ఆయన గతంలో ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియాకు అడ్వైజర్‌గా పని చేశారు.

5.15 సా. వారు ఈ రోజు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులలో ఒకరు ఆర్థిక అంశాలలో మనకు సలహాదారుగా ఉన్నారు. వారు అందించిన అమూల్యమైన సేవలు, సూచనల వల్ల ఆల్‌మోస్ట్ మన అంచనాలు కరెక్ట్ అని తేలాయి. వారి సేవలు వాడుకున్నాము. మన ఆర్థిక శాఖ, ఆర్థిక శాఖ మంత్రిగారు వేసిన అంచనాలు కరెక్ట్ అని తేలింది. ఒక లక్షా ఆరు వందల కోట్ల రూపాయల బడ్జెట్‌ను మనం స్థిరీకరించుకున్నాము. ఇందులో మనం సుమారు రూ. 60,000 కోట్లు ప్లస్, లాస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ కొంత వస్తుంది, చివరలో మార్చిలో ఐదు శాతం అన్ని శాఖలలో కూడా ఎక్కువ వస్తుంది. ఫైనల్ అంచనాలు తేలుతాయి. సెషన్ చివరి నాటికి వివరాలన్నీ వస్తాయి. ఆర్థిక మంత్రిగారు మరల చెబుతారు. అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి జవాబు చెప్పేటప్పుడు మంత్రిగారు, నేను కూడా క్లియర్‌గా చెబుతాము.

మనం అనుకున్న రూ.60వేల కోట్ల పైచిలుకు ఆదాయం మనకు వచ్చింది. జరిగిందేమిటంటే ఒక లోటు వచ్చింది. అదేమిటంటే చాలా డిపార్ట్‌మెంట్సులో ప్రతిపాదించిన విధంగా ఖర్చు పెట్టలేకపోయాము. దానికి కారణం, ఇప్పుడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం స్ట్రెయిట్‌గా లాస్ట్ ఫైనాన్షియల్ ఇయర్‌లో అన్ని స్కీమ్స్ మీద 40 శాతం గ్రాస్‌లో కట్ చేశారు. ద్రవ్యోల్బణాన్ని అధిగమించడానికి ఆర్థికంగా సరైన క్రమశిక్షణ పాటించడానికి వారు ఒక కఠినమైన నిర్ణయం తీసుకొని 40 శాతం ప్లాన్‌లో కట్ చేశారు. ఆ సైజు భారం మన మీద పడింది. అవన్నీ లెక్కలు చూస్తే రూ.29,950కోట్లు ఉంది.

జానారెడ్డిగారు ఒక మాట అడిగారు. గతంలో బడ్జెట్‌కు సంబంధించి ప్రసంగిస్తూ వారు చెప్పారు. ముఖ్యమంత్రిగారూ, మీరెలా పెట్టారు రూ.6500కోట్లు భూముల అమ్మకాల ద్వారా సేకరిస్తామని టార్గెట్ పెట్టుకున్నారు. చాలా భూములున్నప్పటికీ రూ.10వేల కోట్లు దాటలేకపోయారని జానారెడ్డిగారు అడిగారు. వారు కరెక్టే చెప్పారు. మేము పెట్టాము, ప్రయత్నం చేశాము. పరిస్థితులను గమనించాము. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో సాధారణంగా కొంత కన్‌ఫ్యూజన్, కొన్ని అపప్రచారాలు, కొన్ని దుష్ప్రచారాలు ఉంటాయి కాబట్టి అప్పుడు అంత భూమి లేదు. ఇది విలువైన భూమి అని, అమ్మకూడదని, వేరే మార్గాల ద్వారా చేసుకుందాం, మంచి భూమి వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రం స్థిరపడ్డ తరువాత ఆ కార్యక్రమాన్ని తీసుకుందాం, మనకేమి తొందరలేదని, ఆ ప్రక్రియకు శ్రీకారం చుట్టు లేదు. ప్రభుత్వం గుంట భూమిని కూడా విక్రయించలేదు. ఒక స్ట్రేటజీ ప్రకారం బడ్జెట్‌లో పొందుపరచుకున్నా ప్రజల సొమ్ము కాబట్టి ప్రభుత్వ ఖజానాకు ఎక్కువ డబ్బులు వస్తే మంచిదని, ప్రస్తుత సంవత్సరంలో అమ్మడం తెలివితక్కువ తనమని, దానిని మేము విరమించుకున్నాము. ఇప్పుడిప్పుడే తెలంగాణ రాష్ట్రంలో బూమ్ పికప్ అవుతోంది. మంచి అప్రాప్రియేట్ టైమ్‌లో పూర్తి చేస్తాము. దానిని ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రిగారు ఎంతో కొంత పొందుపరచి ఉంటారు. రేపు ఆ లెక్కలు మన ముందుకు వస్తాయి. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరువాత దానిని ఇవ్వాలి. ఈ రెండూ కలిపితే కేంద్రం కట్ చేసిన 40 శాతం ప్లాన్‌సైజ్, భూముల అమ్మకాలు కలిపితే రూ.1500 కోట్లతో మనం వేసుకున్న అంచనా వంద శాతం కరెక్ట్ ఉందని సభకు మనవి చేస్తున్నాను.

ఇప్పుడు ఎఫ్ఆర్‌బిఎమ్ పెంచిన తరువాత మన సెంట్రల్ డెవల్యూషన్ పెరిగిన తరువాత మన అంచనాలు మనం చేసుకుంటున్నాము. రేపు కరెక్టు లెక్కలు వస్తాయి. రాబోయే వార్షిక ప్రణాళిక పెట్టినప్పుడు పూర్తి లెక్కలు వస్తాయి. పద్దుల వారీగా వస్తాయి. కాబట్టి రఫ్ అంచనా ప్రకారంగా, ప్రొఫెసర్ జి.ఆర్. రెడ్డిగారు, ఆర్థిక శాఖ కార్యదర్శిగారు ఇతర ఆర్థిక రంగ నిపుణులు అందరం కూర్చుని చూసిన తరువాత ఒక లెక్కకు వచ్చాము. రాబోయే ఐదు సంవత్సరాలలో గ్రోత్ రేటు సెంట్రల్ డెవల్యూషన్ మన పర్మిజబుల్ ఎఫ్ఆర్‌బిఎమ్ ఇతరత్రా మన ఆదాయాలు లూప్‌హోల్స్ బ్లాక్ చేయడం, అన్నీ కలిపి లెక్క వేస్తే స్థూలంగా తెలంగాణ రాష్ట్రం ఐదు సంవత్సరాలలో ఖర్చు చేయబోయే బడ్జెట్ మొత్తం కలిపి ప్లాన్, నాన్ ప్లాన్ రూ.6 లక్షల కోట్లుగా ఉంటుంది. ఇంకా కొంత భూముల అమ్మకాలు కలిసొస్తే, దాదాపు 30 వేల కోట్లు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. అది ఏ విధంగా ఉంటుందనేది తెలుస్తుంది. రూ.6 లక్షల కోట్లు మనం రాబోయే ఐదు సంవత్సరాలలో ఖర్చు పెట్టడానికి మనకు సంపూర్ణమైన వెసులుబాటు ఉంది. స్టెబిలైజ్ స్టేట్‌గా దేశంలో సర్‌ప్లస్ బడ్జెట్ ఉన్న రాష్ట్రంగా మనం ఉంటాము.

రూ.6 లక్షల కోట్లలో స్థూలంగా లెక్కలు చూస్తే రూ.3లక్షల 75వేల కోట్లు నాన్ ప్లాన్ దిశగా ఖర్చు అవుతుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా హాస్టల్స్, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతోబాటు పెన్షన్లు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నాము.

వీటిలో కొన్ని సంక్షేమ కార్యక్రమాలు మాత్రమే ప్లాన్ బడ్జెట్‌లో కనిపిస్తాయి తప్ప చాలా వరకు నాన్ ప్లాన్‌లో కనిపిస్తాయి కాబట్టి నాన్ ప్లాన్ అంటే కేవలం ఉద్యోగ జీతభత్యాలు, ప్రభుత్వం విద్యుత్‌కు ఇచ్చే సబ్సిడీ మొదలైనవన్నీ నాన్ ప్లాన్ క్రిందకు వస్తాయి. అందరికీ తెలుసు.రూ.3 లక్షల 75 వేల కోట్లు నాన్ ప్లాన్ దిశగా మనం ఖర్చు చేయబోతున్నాము. మిగిలిన రూ.2 లక్షల 25వేల కోట్లు అభివృద్ధి కార్యక్రమాల మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయబోతుంది. ఇది స్థూలంగా లెక్క. దీనిలో ఏ విధంగా ఖర్చు చేస్తాము, మన ప్రయాణం ఎటు పోతుందనేది ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 9 నెలల కాలం గడిచిన తరువాత మనం ఇప్పుడు ఒక అంచనాకు రాగలిగిన అవకాశం ఉంది. బడ్జెట్ సందర్భంగా సమయం ఉంది మనకు. దీనిని అనుసరించుకొని నిర్మాణాత్మకమైన సూచనలు సభ్యులు అందించాలని అందరినీ కోరుతున్నాను. మనం ఎటు వైపు వెళ్లాలి. కొత్త రాష్ట్రం కాబట్టి అందరి సూచనలు, సలహాలు అవసరం . డిమాండ్సుతోపాటు నిర్మాణాత్మకమైన కన్‌స్ట్రక్టివ్ సజెషన్సు కూడా అన్ని పక్షాల వారు ఇంక్లూడింగ్ అధికార పార్టీ వారు ఇవ్వాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధానంగా సంక్షేమం మీద తొలి ప్రాధాన్యం ఇస్తున్నాము. సంక్షేమానికి గతంలో దాదాపు రూ.8450 కోట్లు ఖర్చు పెడితే ఈ ప్రభుత్వం అన్ని పెంచాము కాబట్టి రూ.25వేల కోట్లు పై చిలుకు ఖచ్చితంగా వచ్చే వార్షిక సంవత్సరంలో సంక్షేమం దిశగా ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నాము.

తరువాత ఇరిగేషన్, ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ, రోడ్లు, అర్బన్ డెవలప్‌మెంట్, డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు, వైద్యం, విద్య, గృహనిర్మాణం, పారిశ్రామికీకరణ, వ్యవసాయం, పచ్చదనం పెంపు వీటి మీద స్థూలంగా మన అభివృద్ధి అంతా ఆధారపడి ఉంటుందని సభకు తెలియ చేస్తున్నాను. చాలా సందర్భాలలో చాలా మంది పెద్దలు కొన్ని పథకాలు ప్రారంభం కాలేదని చెప్పారు.

మొట్టమొదటగా గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి భూములు అమ్మకుండా , భూముల క్రమబద్ధీకరణకు శ్రీకారం చుట్టాము. పేపర్ వాళ్లు పరిమిత జ్ఞానం వల్లనో, తెలియకనో తప్పుగా వ్రాశారు. “తెలంగాణా ప్రభుత్వం రూ.25వేల కోట్లు అంచనాలు పెట్టుకోగా, వచ్చింది రూ.1000 కోట్లు మాత్రమే” అని వ్రాశారు. అసలు భూములు అమ్మనే లేదు. రూ.6500కోట్లు అంచనా వేసుకున్నాము. కాని అమ్మలేదు. క్రమబద్ధీకరణ రెండు భాగాలుగా ఉంది. ఒక హిస్టారికల్ డెసిషన్ తీసుకున్నాము. పేదలు అనగానే జెసిబిలతో రెవిన్యూ అధికారులు పోవడం, వారి గుడిసెలు కూల్చి వేయడం మొదలైనవన్నీ గతంలో చూశాము. ఈ కథంశాలతో అనేక సినిమాలు వచ్చాయి.

పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కాబట్టి గుడిసెలు వేసుకున్న వారు, 125 గజాల లోపున్న వారు, ఎక్కువ మంది ఉండరు. కాబట్టి ఒక శాతం ఎగ్జెంప్ట్ చేస్తే అందరూ నిరుపేదలు కాబట్టి మురికి వాడలలో నివసించే వారు, వాళ్లకు ఉచితంగానే ఎక్కడున్నారో అక్కడే పట్టాలు ఇవ్వాలని నిర్ణయం చేశాము. ఇందులో రెండు క్యాటగిరీస్ ఉన్నాయి. నేను చాలా సంతోషంగా ప్రకటిస్తున్నాను. జి.ఓ.58 క్రింద ఇప్పటి వరకు ప్రభుత్వానికి అందిన దరఖాస్తులు 3,36,000 కుటుంబాల వారు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్ఎల్‌సి కోడ్ అయిపోగానే 3,36000 మందికి రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా పట్టాలు పంపిణీ చేయబోతున్నామని సభలో ప్రకటిస్తున్నాను. అందులో జిల్లాల వారీగా వివరాలున్నాయి.

జి.ఒ. 58 క్రింద ఆదిలాబాద్ జిల్లాలో 24,893 కుటుంబాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. హైదరాబాదు సిటీలో 60,459 ధరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. కరీంనగర్ జిల్లాలో 10, 330 దరఖాస్తులు, ఖమ్మం జిల్లాలో 21,393 దరఖాస్తులు, మహబూబ్‌నగర్ జిల్లాలో 5,226 దరఖాస్తులు, మెదక్ జిల్లాలో 19,001 దరఖాస్తులు, నల్గొండ జిల్లాలో 15,250 దరఖాస్తులు, నిజామాబాద్ జిల్లాలో 4,354 దరఖాస్తులు రంగారెడ్డి జిల్లాలో 1,43,805 దరఖాస్తులు అందాయి. రంగారెడ్డి జిల్లా చిన్న జిల్లా అయినా హైదరాబాదు చుట్టూ ఉన్న పెరిఫెరల్ అంతా రంగారెడ్డి జిల్లాగా పరిగణించబడుతుంది కాబట్టి రంగారెడ్డి జిల్లాలో ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. నగరంలో తక్కువ దరఖాస్తులు వచ్చాయనుకుంటే రంగారెడ్డి జిల్లాలో చాలా ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. వరంగల్ జిల్లాలో 32,158 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం కలిపి 3,36,869 దరఖాస్తులు ప్రభుత్వానికి వచ్చాయి. నిరుపేదలందరికీ రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే మొత్తం సర్టిఫికెట్సు తయారు చేసి, వాళ్లకు ఇచ్చి, వాళ్ల జీవితాలలో వెలుగు నింపుతుందని సభకు తెలియ చేస్తున్నాను. గత ప్రభుత్వాలు ఎప్పుడు ఇటువంటి కార్యక్రమాలు చేయలేదు. కాని తెలంగాణ ప్రభుత్వం ఖచ్చితంగా ఈ పని విజయవంతంగా పూర్తి చేస్తుందని, తమ ద్వారా గౌరవ సభకు మనవి చేస్తున్నాను.

జి.ఒ.59 క్రింద 125 గజాలపైబడి ఉండే వారికి మామూలు జీఓలో పెట్టాము. మరల కోర్టుకు వెళ్లినా కోర్టు స్టే ఇచ్చే పరిస్థితి లేకుండా క్రమబద్ధీకరణ కోసం పెట్టాము. ఇందులో 1,33,000 దరఖాస్తులు ప్రభుత్వానికి వచ్చాయి. ఇవి కూడా కంప్లీట్‌గా ఫీజులు కూడా చెల్లించి ఉన్నారు. దీని కోసం 12 శాతం అడ్వాన్సు కట్టమని అన్నాము. అందులో భాగంగా రూ.133.5 కోట్లు ప్రభుత్వానికి

సమకూరింది. 12.5 శాతం అంటే 8 శాతం కట్టారు. రూపాయిలో పన్నెండున్నర పైసలు కట్టారు. ఇంకా మిగిలిన 87.5 శాతం ప్రభుత్వానికి రావాలి. దాని ద్వారా రూ.1100 కోట్లు క్రమబద్దీకరణ ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరంలో మనకు డబ్బు సమకూరబోతుంది. వాళ్లు కూడా 1,33,000 మందికి వెసులుబాటు వస్తుంది. మొత్తం కలిపి 469000 కుటుంబాలకు రిలీఫ్ రాబోతుంది. ఇది పేద వారికి ఒక గొప్ప రిలీఫ్ . This will be a great relief to the poorest of the poor, middle class and lower middle class families. తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఫలితంగా పేదలకు బంగారు తెలంగాణ సాధనలో భాగంగా తొలి అడుగు పడుతుంది.

సంక్షేమానికి సంబంధించి చాలా ఫిగర్సున్నాయి. సమయం తక్కువ ఉంది. ఇంతకుముందు మనవి చేశాను. మేము చెప్పినవి చెప్పినట్టు తుచ తప్పకుండా అమలు చేస్తున్నాము. చాలా సందర్భాలలో విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. అది వారి విచక్షణకే వదలి వేస్తున్నాను. మేము చెప్పినవన్నీ చేశాము. ఎందుకోసమంటే పెన్షన్సు కూడా ఒక ప్రభుత్వం వాళ్లు గతంలో రూ.70లు ఇచ్చారు. ఇంకో ప్రభుత్వం రూ.200 ఇచ్చారు. మేము రూ.1000లు ఇస్తామని చెప్పాము. వికలాంగులకు రూ.1500 ఇస్తామని చెప్పాము. గతంలో 29 లక్షల మంది ఉంటే ఇప్పుడు 30,76,000 మందికి అంటే అదనంగా లక్షా డెబ్బై ఆరు వేల మందికి పెన్షన్సు ఇవ్వబోతున్నాము. ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఎక్కడైనా డబ్బులు ఇవ్వలేదని మీ దృష్టిలో ఉంటే మా దృష్టికి తెస్తే ఇస్తాము.

సమగ్ర కుటుంబ సర్వే చేశాము. చాలా వరకు డేటా వచ్చింది. హౌసెస్ ఫౌండెడ్ లాక్ట్ అనే కాలమ్ ఉంది. ఆ సమయానికి వారు లేరు. అలాంటివి కూడా 6 లక్షల కుటుంబాలు డేటా ప్రభుత్వానికి రాలేదు. మిస్సింగ్సు ఉండే అవకాశం ఉంది. కాబట్టి గౌరవ శాసన సభ్యులు ప్రభుత్వం ఈ పెన్షన్సు మీద గత ప్రభుత్వాలు పోయిన సంవత్సరం రూ.870 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం 4000 కోట్లు పెన్షన్సు కోసం ఖర్చు చేస్తుంది. ఇంకా రూ.200 కోట్లు ఖర్చు పెట్టడానికి వెనుకాడబోము. శాసనసభ్యులు, మంత్రులు తమ తమ నియోజక వర్గాలలో, శాసన పరిషత్తు సభ్యుల దృష్టికి రాని, మిస్ అయినవాళ్ల వివరాలుంటే దయచేసి ప్రభుత్వానికి తెలియ చేయండి. వంద శాతం వారికి కూడా ఆఖరి మనిషివరకు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

5.30 సా. ఇందాక పాయం వెంకటేశ్వర్లు గారు ధర్నాలు జరిగాయని చెప్పారు. అవి రాజకీయ ధర్నాలు. వాటిని మేము పట్టించుకోదలచుకోలేదు. మేము స్పష్టంగా చెప్పాము. ధర్నాలు చేయించకండి, దరఖాస్తులు పెట్టుకోమని చెప్పాము. ధర్నాల వల్ల ఒరిగేదేమి లేదు. దండగమారి పని. దరఖాస్తులు పెట్టేస్తే, గవర్నమెంట్ ఇవ్వడానికి రెడీగా ఉంది. ఇంకా ధర్నాలెందుకండీ? పాలసీ క్లియర్‌గా ఉంది. We are ready to give. We will reach till the last man. ఇందాక అక్బరుద్దీన్ గారు చెప్పారు. Minorities పెన్షన్ల గురించి అడిగారు. డెబ్బై ఆరు వేల మందికి పెన్షన్స్ వచ్చాయని అన్నారు. వారు చెప్పిన తరువాత మా సెక్రటరీస్ వెళ్లి సమాచారం తీసుకొచ్చారు.

میں اکبر صاحب کو ایک بات بتانا چاہتا ہوں۔ اکبر صاحب! یہ بات میں اس لئے کہہ رہا ہوں، Latest figures: 2,43,613 Muslims are getting Pension under this Programme, اور یہ اگر مسلمانوں کے percentage کے حساب سے دیکھا جائے تو 8 فیصد بنتا ہے۔ اور دوسروں کو ملنے کا مقابلہ اگر کیا جائے تو مسلمانوں کو 8% مل رہا ہے۔ اکبر بھائی نے جو figures بتائے ہیں وہ پرانے website کے figures ہوں گے۔ میں صحیح اعداد و شمار دے رہا ہوں۔ میں اکبر بھائی کو تحفہ دیتا ہوں۔ آپ اس کی جانچ کر لیجئے۔

అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఇందాక జీవన్‌రెడ్డి గారు మాట్లాడారు. గతంలో కూడా నేనుచెప్పాను. దళితులకు మూడెకరాల భూమి తప్పకుండా ఇస్తాము. మేము దానికి కట్టుబడి ఉన్నాము. It is a good programme. గతంలో ప్రభుత్వాలు దళితులకు భూములను పంచాయి అని జీవన్‌రెడ్డి గారు వారి ప్రసంగంలో చెప్పారు. నిజమే, పంచారు, దానిని ఎవరూ కాదన లేదు. ఎఫర్ట్స్ జరిగాయి. కానీ ఆ పంపకము, అసైన్‌మెంట్ అశాస్త్రీయంగా ఉంది, un scientific గా ఉంది. ఇరవై గుంటలు, పది గుంటలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఒక ఎకరం ఇచ్చారు, అర ఎకరం ఇచ్చారు. మేము భావించినది ఏమిటంటే, ఆ ఇచ్చిన దానిలో దాదాపు 17 నుంచి 18 శాతము అన్యాక్రాంతము అయినది. హైదరాబాదు చుట్టుప్రక్కల అయితే వేల ఎకరాలు అన్యాక్రాంతం అయింది. దానికి ఇప్పుడు చేసేది ఏమి లేదు. అనేక కళాశాలలు, కథలు, కార్ఖానాలు, రకరకాల ఇనిస్టిట్యూషన్లు చట్టానికి వ్యతిరేకంగా ఆ భూములలో నిర్మించబడ్డాయి. దాని గురించి మేము విచారిస్తున్నాము. దానిని ఏ పద్ధతిలో చేయా లో, ఏమి అవలంభించాలో అన్న విషయాల నిమిత్తం సిపిఎల్ఏ వారు ఆ వివరాలను సేకరిస్తున్నారు. దానికి ఏమి చేయాలోమనమందరం కలిసి ఆలోచిద్దాము. అవసరమయితే ఒక అఖిల పక్షసమావేశాన్ని పిలుచుకొనిమాట్లాడి అందరం కలిసి ఒక స్ట్రాటజీ అడాప్ట్ చేసుకుందాము. అయితే ఈ

మూడు ఎకరాల భూమి పంపిణీలో మా ఉద్దేశ్యం ఏమిటంటే అధ్యక్షా, నేను మళ్ళీ ఒకసారి మనవిచేస్తున్నాను. ఒకరం భూమి ఉన్నట్లయితే రెండు ఎకరాలు కొని ఇస్తాము. ఎందుకంటే మూడు ఎకరాల భూమి ఒక viable economical unit అవుతుంది. ఒక కుటుంబానికి మూడు ఎకరాల భూమి, దానికి సాగునీరు, అవసరమైన పెట్టుబడి కనుక ఉంటే ఆ కుటుంబం దానిమీద జీవించగలుగుతుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. ఆ విధంగా మూడు ఎకరాలను మేము ప్రపోజ్ చేశాము. ఇప్పటి వరకు మేము టేకాఫ్‌కు, లాంచ్‌కు రూ.185 కోట్లు కలెక్టర్లకు రిలీజ్ చేశాము. ఒక్క మెదక్ జిల్లాలో 19 కోట్లు రిలీజ్ చేస్తే వాటినిమొత్తం ఖర్చు పెట్టారు. మిగతా 9 జిల్లాలలో..... అంటే 8 జిల్లాలన్న మాట హైదరాబాదులో వ్యవసాయ భూములు ఉండవు. మిగతా 8 జిల్లాలలో 50 శాతము కూడా డబ్బులు ఖర్చు కాలేదు. గౌరవ శాసన సభ్యులను గౌరవ ఎంఎల్‌సిలను గౌరవ పార్లమెంటు సభ్యులను గౌరవ మంత్రి వర్యులను తమ ద్వారా నేను విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, ఈ విషయంలో డబ్బులకు కొరత లేదని చెబుతున్నాను. ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలను ప్రతిపాదించింది. రూ.185 కోట్లు రిలీజ్‌చేస్తే, ఖర్చు చేయబడింది రూ.56 కోట్లు మాత్రమే. ఇది కొనుగోలు అధ్యక్షా, గవర్నమెంటు దగ్గర ఉన్న భూమిని పంచడం కాదు ఇది. పెద్ద పెద్ద ఫిగర్లను చెప్పలేదు మేము మూడు ఎకరాల భూమి, దళితులకు ఎంత మందికి వస్తే అంత సంతోషం అధ్యక్షా. పదివేల కిలోమీటర్ల ప్రయాణం అయినా ఒక అడుగుతోనే పడుతుంది. మా ప్రయత్నం ఏమిటంటే, ఎన్ని కుటుంబాలు ఈమూడు ఎకరాల భూమిని పొందుతుందో, పెట్టుబడిని పొందుతుందో, నీటి వసతి పొందుతుందో తెలిస్తే, ఆ కుటుంబం స్థిర పడినట్లు లెక్కవేసుకోవడానికి మనకు ఆస్కారం ఉంటుంది. ఇప్పటి వరకు ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో స్ట్రెయిట్‌గా మూడు ఎకరాలు కొని ఇవ్వమని చెప్పాము. అంత వరకే చేశారు. ఈ సంవత్సరం ఈ బడ్జెటు తరువాత, నిజానికి 14వ ఆర్థిక సంఘం యొక్క తీర్పు రావలసి ఉండె. కేంద్ర ప్రభుత్వం యొక్క నీతి బయట పడాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా బడ్జెటు పెట్టాల్సి ఉంది. All these things were awaited . వీటి కోసం మనం ఎదురు చూశాము. చకోర పక్షుల లాగా ఎదురు చూశాము. కేంద్ర ప్రభుత్వం బడ్జెటు ఎట్లా ఉంటుందోనని చూశాము. కేంద్రంలో గతంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండేది. ఇప్పుడు బీజేపికి అధికారం వచ్చింది. వీళ్ళపద్ధతి ఎట్లా ఉంటుంది, వాళ్ళు రియాక్షన్ ఎట్లా ఉంటుంది, వారి స్పందన ఎట్లా ఉంటుంది, కొత్త పథకాలు తెస్తారో లేదో తెలియదు. నిన్ననే ప్రధాన మంత్రిగారు ప్రకటించారు, ప్లానింగ్ కమీషన్‌ను రద్దు చేస్తున్నాము. నీతి ఆయోగ్‌ని పెడుతున్నామని అన్నారు. మరి నీతి ఆయోగ్ విధివిధానాలు ఎట్లా ఉంటాయి, 14వ ఆర్థిక సంఘం నిర్ణయం ఎట్లా ఉంటుంది, అవి లంభించబోయే విధాన ం ఎట్లా ఉంటుందో తెలియదు. The broad fiscal policy of the country lies with the centre. దేశం యొక్క మౌలికమైనటువంటి ఆర్థిక విధానం ఎట్లా ఉంటుందో కేంద్రం చేతిలో ఉంటుంది, మనకు చాలా తక్కువ పరిధులు ఉంటాయి. ఏ విధానం పెడతారో, దాని ప్రకారం మనం ముందుకు పోవాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలు ఉంచుతారు, కొన్ని కట్ చేస్తారు. నేను వారికి హెచ్చరిక కూడా చేశాను. మా నిరసనను కూడా తెలియచేస్తాము అని చెప్పాను. ఈ శాసనసభ నుంచి తీర్మానము చేసి కూడా పంపిస్తాము. మచ్చుకు నేను ఒక ఉదాహరణ చెపుతున్నాను. ఐసిడిఎస్ అనే ఒక పథకం ఉంది. ఆ పథకం ద్వారా చైల్డ్ ఉమెన్ కేర్‌కు సంబంధించి అంగన్‌వాడీ సెంటర్లను నిర్వహిస్తూ ఉంటారు. తక్కువ జీతమే ఉన్నా అర్థ ఆకలితో ఉన్నా గత ప్రభుత్వాలు అంగన్‌వాడీ వర్కర్లను నిర్లక్ష్యం చేశారు. వారు అర్ధాకలితో ఉంటున్నారు, ఎంతో పని చేస్తున్నారు. వారిని, ఒకరోమో గుర్రాలతోని తొక్కించారు, ఒకరోమో వారిని గురించి పట్టించుకోలేదు. జిల్లాలలో అడ్మినిస్ట్రేషన్ అంతా కూడా వారిమీదే పడుతుంది. కలెక్టర్లు, ఆర్‌డిఓలు, రాజులు, సామంతులు అందరూ కూడా వారి మీదనే ఆధారపడి ఉంటారు. అధ్యక్షా గ్రామాలలో పోల్ స్లిప్పులు కూడా అంగన్‌వాడీ వర్కర్లే పంచాలి. ఏ పని వచ్చినా కూడా వారి నెత్తినే పడుతుంది. వారికిచ్చే జీతం సరిపోవడం లేదు. వాళ్ళు అర్ధాకలితో జీవిస్తున్నారు. పిల్లలను సాకడం, గర్భిణి స్త్రీలను చూడటం, దానితోపాటూ ఎక్స్‌ట్రా బర్డెన్‌ను కూడా వారు మోస్తున్నారు. మరి ఎందుకో కేంద్ర ప్రభుత్వం వారి మీద దయ చూపడం లేదు. మేము చెప్పాము మీరు మంచి పని చేయడం లేదు, ఇది మహిళలకు సంబంధించింది అని. గతంలో కేంద్ర ప్రభుత్వం రూ.15,800 కోట్లు ఐసిడిఎస్‌కు కేటాయించింది. కానీ ఎందుకో కేంద్ర ప్రభుత్వం దానిని 50 శాతం కట్ చేసి రూ.8000 కోట్లకు కుదించింది. నేనువెంటనే రియాక్ట్ అయి ఆర్థిక శాఖా మంత్రి శ్రీ అరుణ్ జైట్లీ గారికి చెప్పాను ప్రధాన మంత్రిగారి ప్రధాన కార్యదర్శిగారికి చెప్పాను. మన రాష్ట్రం నుంచి మంత్రిగా ఉన్న శ్రీ బండారు దత్తాత్రేయగారికి, ఆంధ్ర రాష్ట్రం నుంచి మంత్రిగా ఉన్న శ్రీ వెంకయ్య నాయుడు గారికి కూడా నేను ఫోను చేసి చెప్పాను అధ్యక్షా. మీరు కాశ్మీరు నుంచి కన్యాకుమారిదాకా మహిళల తోని పోరాటం పెట్టుకుంటున్నారు ఇది మంచి పద్ధతి కాదు,

దయచేసి రూ.8000 కోట్లకు మాత్రం కట్ చేయకండి అన్నాము. ఇది పద్ధతి కాదు అని చెప్పాను, వారు చూస్తాము. సానుకూలంగా ఉంటాము అన్నారు. బడ్జెటు సమావేశాల చివరలో మాకు తెలుస్తుంది. కొత్త ప్రభుత్వంలో ఇలాంటి అంశాలు ఎన్నో ఉంటాయి. ఈసారి వారు కుదించినప్పటికీ, ఐసిడిఎస్ కార్యక్రమాలను, అంగన్‌వాడీ, మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలను తగ్గించినప్పటికీ, ఎంత తగ్గించినప్పటికీ ఎంత భారము అయినా సరే ఆ పథకాన్ని తెలంగాణ రాష్ట్రం కొనసాగించబోతోంది. మును కుదించదలచుకోలేదు అధ్యక్షా, ఖచ్చితంగా అంగన్‌వాడీ వర్కర్ల జీతాలు కూడా ఎంతోకొంత వెసులుబాటు మేర పెంచబోతున్నాము. అదే విధంగా మహిళలను గత ప్రభుత్వాలలో చాలా నిర్లక్ష్యం చేశారు. వారికి కడుపునిండా పెట్టండి. ఎంత ఖర్చు అయినా సరే భరించండి అని చెప్పాము. దానికి పరిమితి లేకుండా మేము కూడా ఇస్తాము అన్నాము. అధ్యక్షా, ఈ మధ్య జిల్లాకు 10 మంది అంగన్‌వాడీ వర్కర్లను పిలిచి నేను మాట్లాడాను. మూ గంటల సేపు మాట్లాడాను. అసలు మీరు ఏమి చేస్తారు, పరిస్థితి ఎట్లా ఉంటుంది అని అడిగితే, వంట పాత్రలను కూడా గత ప్రభుత్వాలు కొని ఇవ్వలేదు అని వాళ్ళు చెప్పారు. వాళ్ళ ఇళ్ళలో ఉన్న గిన్నెలు తెచ్చుకొని, వాళ్ళు అన్నం వొండుకొని తిని, వాటిని కడిగి సెంటరుకు తెచ్చి దానిలో అన్నం వండి ఈ మహిళలకు పెట్టి మళ్ళీ కడుక్కుని వాళ్ళ ఇంటికి తీసుకుని పోతారంట. ఇంత దుస్థితి అధ్యక్షా, మేము ఇంత చేసినాము అంత చేసినాము, అన్ని టెక్కులు, ఇన్ని టెక్కులు అని చెబుతున్నారు. అంగన్‌వాడీ వర్కర్లకు కనీసం వంట పాత్రలను కొని ఇవ్వలేదు. మంత్రివర్యులు తక్షణం దయచేసి బడ్జెటు అయిన తెల్లవారు నుంచే ప్రతి అంగన్‌వాడీ సెంటరుకు ఒక వెయ్యి రూపాయలు పెట్టి వంట పాత్రలు కొనివ్వండి. కొంచెం గౌరవంగా ఉంటుందని కూడా చెప్పాము. వాళ్ళకుజీతాలు కూడా పెంచబోతున్నాము. ఆ వివరాలు ఇప్పుడు మేము చెప్పము. ఫైనాన్సు మినిస్టరుగారు ఎంత పెంచుతునాజ్నిము. ఏమేమి చేయబోతున్నాము, ఆ బడ్జెటు కూడా ఎంత పెంచామో ఫిగర్స్ అన్నీ కూడా వారు చెబుతారు ఇప్పుడు చెప్పడం భావ్యం కాదు. రేపే బడ్జెటు వుంది కాబట్టినేను దాని జోలికి పోవడం లేదు. తప్పకుండా మేము వాటిని పెంచబోతున్నాము. దానిని కొనసాగిస్తా వున్నాము. కళ్యాణ లక్ష్మికి సంబంధించి అక్బరుద్దీన్ ఒవైసీగారు, మరొక సభ్యులు చెప్పినారు. నేను గౌరవ శాసన సభ్యులకు మనవి చేసేది ఒక్కటే నేను ఈ పథకాన్ని సదుద్దేశంతోనే పెట్టాను తప్ప దురుద్దేశంతోని పెట్టలేదు. తప్పకుండా దానిని అమలు చేయాలనే సంకల్పంతోని ఉన్నాము. దాని అమలులో కొన్ని సమస్యలు ఉంటాయి. బాలారిష్టాలు అంటారు. అవన్నీ మనకు తెలుసు. మీ ప్రాంతాలలో మీ అధికారులతోని మీ నియోజకవర్గాలలో కో ఆర్డినేట్ చేయించండి. ఎక్కడ అయినా గ్యాప్ ఉంటే సంబంధిత మంత్రులకు చెప్పండి. ఎస్.సి. వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు చెప్పండి. సంబంధిత సెక్రటరీలకు, కలెక్టర్లకు చెప్పండి. దయచేసి దానిని అమలుచేయించడంలో మీ సహకారం కావాలని చెప్పి నేను కోరుతున్నాను. ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అదే సందర్భంలో జీవన్‌రెడ్డిగారు ఒకమాట మనవి చేశారు. బంగారు తల్లి స్కీం మేము పెట్టాము అన్నారు. పెట్టిన మాట వాస్తవమే అధ్యక్షా, పోయిన జనరల్ ఎలక్షన్లకు నాలుగు నెలల ముందు పెట్టారు. కాని అది ఎట్లా చేయాలో ఒక పకడ్బందీ విధానాన్ని కూడా పెట్టలేదు. ఈ మధ్యనే ఆ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మేము అందరం చర్చ చేశాము. ఆ పథకాన్ని ఏమి చేయాలో ఈ శాసనసభ ముగిసేలోపు తప్పకుండా సభకు తెలియచేస్తాము. ఇప్పుడు మేము ఇంకా నిర్ధారణకు రాలేదు. ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకొని సమావేశాలు ముగిసేలోపు సభ్యులకు వారి సందేహాలకు తప్పకుండా నివృత్తి చేస్తామని నేను మనవి చేస్తు న్నాను. మొత్తం మీద సంక్షేమానికి సంబంధించి కొన్ని కార్యక్రమాలను చేస్తున్నాము. హాస్టళ్ళలో ఉండే పిల్లలు మన తెలంగాణకు భవిష్యత్తు కాబట్టి, దాదాపు రూ. 125 కోట్ల అదనపు భారం అయినా కూడా దానిని భరించి హాస్టళ్ళకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నాము. త్వరలోనే తప్పకుండా వాళ్ళకు కొంత మెరుగైనటువంటి మెస్ ఛార్జీలు ఇస్తాము. సమావేశాలు ముగిసేలోపే సభ ముందు ఆ విషయాన్ని కూడా చెపుతామని కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తరువాత అధ్యక్షా, పెద్దలు చాలా మంది అడిగారు. కేజి టు పీజి కార్యక్రమం గురించి అడిగారు. తొమ్మిది నెలలు గడిచిపోయింది. ఏమయింది. ఎక్కడకు పోయింది అని సభ్యులు అన్నారు. అధ్యక్షా, ఈ ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పాము. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు మాకు ఐదేళ్ళ సమయం ఉంది. ఈ తొమ్మిది నెలలలోనే మాయా మశ్చీంద్ర చేసి చూపించాలంటే మా చేతుల్లో అల్లా ఉద్దీన్ అద్భుత దీపం ఉండదు కదా అధ్యక్షా. we have sufficient time. నా రిక్వెస్టు ఏమిటంటే కేజి టు పీజి అనేది చిన్న విషయం కాదు. మేము తొందరపడదలచుకోలేదు. నెక్స్ట్ అకడమిక్ ఇయర్, ఈ ఇయర్ ఆ ఇయర్ అని మేము చూడటం లేదు అధ్యక్షా. లక్ష్మణ్‌గారు వారి ప్రసంగంలో కరెక్టుగా చెప్పారు. చుక్కా రామయ్యగారు లాంటి విద్యావేత్తలే కన్ఫ్యూజ్ అయ్యారు అన్నారు. నిజమే మరి, చుక్కా రామయ్యగారు కన్ఫ్యూజ్ అయ్యేంత కన్ఫ్యూజన్ ఉంది కదా దాని వెనుక, ఫస్ట్ క్లాస్ మొదలయింది అంటు మళ్ళీ ఫస్ట్ క్లాస్ చదవడు కదా. ఇందులో రెండు మూడు విషయాలు ఉన్నాయి.

పిలగాళ్ళని అంటే, అమ్మాయినో అబ్బాయినో తేవాలి. స్కూలులో పెట్టాలి ఏ వయసు నుంచి పెట్టాలి? కలిగిన వాళ్ళ పిల్లలకేమో హైదరాబాదులో దండీగా ప్లే స్కూళ్ళు ఉన్నాయి. ఆంగ్లమాధ్యమంలో చెపుతారు. కాన్వెంటు స్కూళ్ళలో స్టాండర్డ్స్ పెడతాము అన్నాము. పెట్టి తీరుతాము కానీ ఏ వయసులో పిల్లలను తేవాలి హాస్టలుకు.. మరి అంతకు ముందు వాళ్ళు ఎక్కడ చదవాలి... 6, 7 సంవత్సరాల పిల్లలు అంటే ... ఐదేళ్ళ పిల్లలను తెస్తే వారి ఆరోగ్యం, వారు హోం సిక్ అవుతారు, తల్లితండ్రులను విడిచిపెట్టి ఉండలేరు. మరి ప్లే స్కూళ్ళలో దానికి అరేంజ్‌మెంట్లు కావాలి. ఎక్కడ చేయాలి. ఎలా చేయాలిప్రతి ఊర్లో పెట్టాలా, దాని తదనంతరం ఆంగ్ల మాధ్యమం, ఇప్పుడు ఉన్న టీచర్లకు ఇంగ్లీషు చెప్పే సామర్ధ్యం లేదు. అంతా కలిపి ఒక మూడు లక్షల మంది విద్యార్థులకు కొన్ని ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు ఉన్నా వారు హోం సిక్ అవుతారు. తల్లితండ్రులను విడిచిపెట్టి ఉండలేరు. మరి ప్లే స్కూళ్ళలో దానికి అరేంజ్‌మెంట్లు కావాలి. ఎక్కడ చేయాలి, ఎలా చేయాలి ప్రతి ఊర్లో పెట్టాలా, దాని తదనంతరం ఆంగ్ల మాధ్యమం. ఇప్పుడు ఉన్న టీచర్లకు ఇంగ్లీషు చెప్పే సామర్ధ్యం లేదు. అంతా కలిసి ఒక మూడు లక్షల మంది విద్యార్థులకు కొన్ని ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు ఉన్నా యి. ఒక మూడు లక్షల మంది విద్యార్థులకు చెప్పే టీచర్లే ఉన్నారు. మరి మిగతా వాళ్లకు చెప్పే వాళ్ళు లేరు. ఇంగ్లీషు టీచర్లు కావాలి. ఇప్పుడు ఉన్న టీచర్లను తొలగించలేము. దానిని ఏమి చేయాలి. అది ఒక పెద్ద ఇష్యూ. దాని తదనంతరం ప్రయివేటు స్కూళ్ళు స్థాపించబడివున్నాయి. దానిలో లక్షమంది టీచర్లు పనిచేస్తూ ఉన్నారు. మరి దీనితోని ఆ ప్రయివేటు స్కూళ్ళన్నీ మునిగిపోవాలా? మరి వాళ్ళు ఏమి చేయాలి. ఇవన్నీ కూడా ఉన్నాయి. కేజి టు పీజి అని చెప్పి టాటా సి యు అని రిబ్బను కట్ చేసి పెట్టేస్తే అది గందర గోళానికి దారి తీస్తుంది. అది సమాజానికి మంచిది కాదు. ఒక అడుగు పడింది అంటే చాలా బాధ్యతగా చాలా ధీటుగా ముందుకు పోయే విధంగా పడాలి.

**5.45 సా.** అందుకే మేం తొందర పడటం లేదు. మన ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి గారు గతంలో కూడా విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పటికే వాటి మీద కొన్ని కమిటీలు వేశారు. ఇప్పటికి మూడు, నాలుగు సమావేశాలు కూడా జరిగాయి. XII class వరకు సి.బి.యస్.ఇ సిలబస్ చెబుతారు. XII class తరువాత కొందరు ఇంజనీరింగులో జాయిన్ అవుతారు, కొందరు ఫార్మాలో జాయిన్ అవుతారు, కొందరు మెడిసిన్‌లో జాయిన్ అవుతారు. ఇలా రకరకాల కోర్సులలో జాయిన్ అవుతారు కాబట్టి ఒక సమగ్రమైన ప్రణాళికను తయారుచేసుకొని ముందుకెళ్లాల్సి ఉంటుంది. అందువల్ల "కేజీ టు పీజీ" ఉచిత విద్య గురించి మేం తొందరపడదల్చుకోలేదు లక్ష్మణ్ గారూ. సంబంధిత అంశం గురించి మేం విద్యావేత్తలతో సంప్రదించిన తరువాత అదే అంశంపై శాసనసభలో కూడా చర్చించి సంపూర్ణమైన అవగాహనతో ముందుకెళ్లాలి తప్ప ఆదరాబాదరాగా ముందుకెళ్లడం ఎవరికీ మంచిది కాదు.

"కేజీ టు పీజీ" ఉచిత విద్యను అమలుచేయడం మాత్రం ఖాయం. వాస్తవానికి ప్రతి నియోజకవర్గానికి ఒక పాఠశాలతో ప్రారంభించి దానిలోని తప్పొప్పులను గమనించి వాటిని రెక్టిఫై చేసుకొన్న తర్వాతనే పాఠశాలల సంఖ్యను పెంచాల్సి ఉంటుంది కాబట్టి సభ్యులు దయచేసి అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించి లక్ష్మణ్ గారు మాట్లాడుతూ ఒక గ్రామంలో ఒక విద్యార్థి ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తే ఆ గ్రామానికి, ఆ మండలానికి, ఆ జిల్లాకు పేరు వస్తుందని చెప్పారు. కానీ పేరు రావడంలేదు కదా ఉన్న పేరు కూడా పోతుంది లక్ష్మణ్‌గారూ. ఇంజనీరింగ్ చదివినవారు హోంగార్డులు, పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేయడంతోబాటు కొందరు ఉపాధి హామీ పనులకు కూడా హాజరవుతున్నారు. అంత గొప్పగా ఇంజనీరింగ్ విద్య ఉంది. ఆల్ ఇండియా ఐ.టి. మీద నాస్కామ్ సమావేశం నిర్వహించినపుడు మీ దగ్గర మేం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ చేయడం లేదని చెబితే ఆ సమావేశంలో పాల్గొన్న నేను సిగ్గుతో తలదించుకోవాల్సి వచ్చింది. ఎందుకని అడిగితే మీ దగ్గర పౌల్ట్రీ ఫారాలు, డెయిరీ ఫారాలు ఇంజనీరింగ్ కళాశాలలైనాయి, వాటిలో సరైన ఫ్యాకల్టీ లేదు, ఎందుకు ఇన్ని ఇంజనీరింగ్ కళాశాలలు పెట్టారని అన్నారు. భారతదేశంలో వంద నకిలీ సర్టిఫికెట్లు వస్తే వాటిలో 75 శాతం హైదరాబాదు నుంచే వస్తున్నాయని చెప్పడంతో సిగ్గుతో తలదించుకోవాల్సి వచ్చింది. ఆ తరువాత పోలీసు ఉన్నతాధికారులతో, సిఐడి విభాగంతో నకిలీ సర్టిఫికెట్ల ముఠాల గురించి విచారిస్తే వారు చర్యలు తీసుకోవడంతో ఈ మధ్యనే వాటి మూలాలు దొరికాయి. వాటి విషయంలో చాలా కఠినమైన చర్యలు తీసుకుంటున్నాం. ఎంబీబీఎస్ చదివినవారు హౌస్ సర్జన్ చేస్తున్న విధంగా ఐ.టి.లో ఇంజనీరింగ్ చేసినవారికి ఐ.టి. కంపెనీలతో, మెకానికల్ ఇంజనీరింగ్‌ను మ్యాన్యుఫ్యాక్చరింగ్‌తో, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌ను, ఎలక్ట్రానిక్ పరిశ్రమతో అనుసంధానించబోతున్నాం. ఆ విధంగా అనుసంధానం చేసినచో ప్రాక్టికల్‌గా వారికి అనుభవం వస్తుంది, క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు వస్తాయి. ఇంజనీరింగ్ విద్యను పటిష్టం చేయాలని, అనుసంధానం చేయాలని ప్రయత్నిస్తున్నాం తప్ప ఇంజనీరింగ్ కళాశాలల మీద మాకు కక్ష లేదు. విద్యార్థులు తెలంగాణకు

భావితరాలు. వానాకాలం చదువులలాగా ఇంజనీరింగ్ పూర్తిచేస్తే ప్రయోజనం ఏముంది? ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు చాలా తెలివిగా ఉన్నారు. ప్రభుత్వం ఉదయం ఉత్తర్వులు జారీచేస్తే 11.00గంటలకు కోర్టు నుంచి స్టే తెస్తారు. హైకోర్టులో ఓడిపోతే సుప్రీంకోర్టుకు వెళతారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో తనిఖీకి ఆదేశిస్తే ప్రభుత్వంపై కోపంతో వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు, సుప్రీంకోర్టు కూడా మరలా ఇంజనీరింగ్ కళాశాలలను నియమ నిబంధనలకు అనుగుణంగా తనిఖీ చేయమని ఆదేశించింది. జెఎన్‌టియు తనిఖీ చేస్తే ఒక ఫ్యాకల్టీని తొమ్మిది కళాశాలల్లో చూపించారు. ఆ వివరాలు బయటపడడంతో విచారణకు సిఐడికి అప్పగించాం, విచారణ జరుగుతోంది. అలాంటి కళాశాలలు కొనసాగాలా లక్ష్మణ్ గారూ! హైదరాబాద్‌లో ఒక లెక్చరర్‌ను రెండు కళాశాలల్లో చూపించారంటే అనుకోవచ్చు, హైదరాబాద్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌ను ఆదిలాబాద్‌లో కూడా చూపిస్తారు. తనిఖీ చేసిన రోజు ఇంజనీరింగ్‌లో పీజీ చేసిన అతను నేను ఈ కళాశాలలో పనిచేస్తున్నానని చెప్పినందుకు ఆ రోజు అతనికి రూ.40వేలు ఇస్తారు. ఇలాంటి ఇంజనీరింగ్ కళాశాలలు మన రాష్ట్రంలో ఉండడం మనకు గౌరవమా? బాగా చదువుకొనే విద్యార్థులకు మరో వంద కోట్లు అయినా ఖర్చు చేద్దాం, కానీ బూటకపు కళాశాలలు రాష్ట్రంలో కొనసాగడం మనకు మంచిది కాదు. అందుకోసం కఠిన చర్యలు తీసుకోమని చెప్పాను.

ఈ సందర్భంలో ఇంకోమాట చెప్పాలి. ఆసరా పింఛన్ల గురించి, రేషన్‌కార్డుల గురించి శాసనసభ్యులు, మంత్రులతోబాటు నేను కూడా ముఖ్యమంత్రిగా వాటి విషయంలో జోక్యం చేసుకోలేదు. పూర్తిగా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులే ఆ కార్యక్రమం నిర్వహించారు. తప్పు చేస్తే శిక్ష ఉంటుందని చెప్పాం. రాజకీయ జోక్యం లేకుండా ఆ కార్యక్రమం చేశాం. ఆ ఇంజనీరింగ్ కళాశాలలలో మా రవాణా శాఖమంత్రి మహేందర్ రెడ్డిగారి కళాశాల, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ మనోహర్‌రెడ్డిగారి రెండు కళాశాలలు కూడా పోయాయి. చట్టం అందరికీ సమానం కాబట్టి మేం ఈ విషయంలో రాజీపడలేదు. ఈ విషయంలో మాకెటువంటి దురుద్దేశం లేదు. అందరం మంచి చేయడానికే ప్రయత్నిస్తున్నాం. విద్యారంగాన్ని సరిచేసి గాడిలో పెట్టుకుందాం. పుట్టగొడుగులలాంటి ఇంజనీరింగ్ కళాశాలలను కొనసాగించి, కళాశాలలున్నాయని సంతోషించినచో జాతీయస్థాయిలో మనకు గౌరవం పోతుంది కాబట్టి మనకు మంచిది కాదు.

ఉద్యోగాలు ఎపుడు భర్తీ చేస్తారని జీవన్‌రెడ్డిగారితో ప్రారంభించి చాలా మంది సభ్యులు అడిగారు. తప్పకుండా భర్తీ చేయాల్సిన అవసరముంది. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడినంతగా ఉపాధ్యాయుల సంఖ్య లేదని చెప్పారు. వాస్తవంగా రేషనలైజేషన్ చేసి చూస్తే అధ్యాపకుల సంఖ్య ఎక్కువగా ఉంది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రతి సంవత్సరం చాలా పాఠశాలలు మూతపడుతున్నాయి. సభ్యులకు అవసరమైతే విద్యాశాఖ మంత్రి ఆ వివరాలను సభకు సమర్పిస్తారు. అపుడు అందరం ఒక ఆలోచనకు రాగలుగుతాం. ఉద్యోగాల భర్తీకి రెండు మూడు ఆటంకాలున్నాయి. వాటిలో ఒకటి కమలనాథన్ కమిటీ నిర్ణయం తీసుకోవాలి, అపుడే మన రాష్ట్రంలో ఎంత మంది ఉద్యోగులుంటారో కచ్చితంగా తెలుస్తుంది. కాంట్రాక్టు ఉద్యోగులను తప్పకుండా రెగ్యులరైజ్ చేస్తాం. వారిలో స్థానికేతరులు చాలా మంది ఉన్నారు కాబట్టి పంపిణీలో వారు కూడా భాగస్వాములే కాబట్టి వారు వారి రాష్ట్రానికి వెళ్లాల్సి ఉంటుంది. మిగిలిన తెలంగాణవారిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తాం. శాశ్వత ఉద్యోగాల పంపిణీ, తెలంగాణకు చెందిన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసినా కూడా రాబోయే రెండు సంవత్సరాలలో లక్ష ఉద్యోగాలు తెలంగాణ యువతకు వస్తాయి. ఈ విషయంలో ఎవరూ బెంబేలు ఎత్తవలసిన పనిలేదని నేను హామీ ఇస్తున్నాను.

మిషన్ కాకతీయను 12వ తేదీన నేను నిజామాబాద్‌లో ప్రారంభించబోతున్నాను. బడ్జెట్ సమర్పించిన మరుసటిరోజు నేను ప్రారంభించబోతున్నాను. ఇప్పటికే 3150 చెరువులకు టెండర్లు పిలిచాం. రాబోయే రెండు మూడు నెలలో పనులన్నీ అద్భుతంగా జరుగుతాయి. శాసనసభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణకు బాగా ఉపయోగపడే కార్యక్రమం ఇది. వాటర్‌గ్రిడ్ గురించి కూడా చాలా మంది పెద్దలు చెప్పారు. ఈ రెండు విషయాలలో సభ్యుల సూచనలను గౌరవిస్తాను. ఈ వేసవిలో రాష్ట్రంలో భూగర్భజలమట్టం బాగా పడిపోయిందని జీవన్‌రెడ్డిగారు, ఇతర సభ్యులు చెప్పారు. వాస్తవంగా పరిస్థితులు అలాగే ఉన్నాయి. పంచాయతీరాజ్ కార్యదర్శికి, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఇంజనీర్-ఇన్-చీఫ్‌కు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. గ్రామీణ ప్రాంతాలలో, పట్టణాల్లో ఏమి చర్యలు తీసుకోవాలో కంటిన్‌జెన్సీ ప్లాన్ తయారుచేస్తున్నారు కాబట్టి రెండు మూడు రోజుల్లో రావచ్చు. కావాలనుకుంటే ఈ సభలో కొంత సమయం కేటాయించి చర్చించవచ్చు. వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని రూ.40వేల కోట్లతో పూర్తి చేయబోతున్నాం. ఊరికొక ఆర్‌ఓసీ పెడితే సరిపోతుందని చెప్పారు కానీ సరిపోదు. గతంలో ఒకవ్యక్తికి ఒకరోజుకు 40లీటర్లుగా(ఎల్పీసిడి) స్థాపించినవి ఉన్నాయి, కొన్ని చోట్ల 30 ఎల్పీసిడి, ఇటీవల స్థాపించినవి 70 ఎల్పీసిడి సామర్థ్యం ఉంది. జాతీయ ప్రమాణాలు, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఒక మనిషికి 100లీటర్ల శుద్ధిచేసిన నీరు

అందించాల్సిన అవసరముంది. పట్టణాలలో ఒక మనిషికి 130లీటర్ల శుద్ధిచేసిన నీరు అందించాల్సిన అవసరముంది. ఇపుడు రూపొందించిన వాటర్‌గ్రిడ్ గ్రామాల్లో 100లీటర్లు, పట్టణాలు, నగరాలలో 130 లీటర్లు అందించే విధంగా రూపొందించాం.

మనకు భూమి విస్తారంగా ఉన్నందున నూతన పారిశ్రామిక విధానాన్ని గత సభలో ఆమోదించాం. ప్రపంచంలోనే అత్యుత్తమమైన పారిశ్రామిక విధానాన్ని మన రాష్ట్రంలో తీసుకొచ్చి సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు ఇవ్వబోతున్నాం. పరిశ్రమలు స్థాపించాలంటే భూమి, నీరు, విద్యుత్తు వెంటనే అందించాల్సి ఉంటుంది. వాటర్‌గ్రిడ్‌లో పది శాతం నీరు పరిశ్రమలకు కేటాయించాలని నిర్ణయించాం. మన రాష్ట్ర అవసరాలకోసం తెలంగాణ వాటర్ సప్లై కార్యక్రమం రూ.40వేల కోట్లతో పెట్టుకున్నాం. ఇది చాలా శుభసూచకం. ఇందుకోసం రూ.10వేల కోట్ల రుణం మంజూరుకు హడ్కో ముందుకు వచ్చింది. నాబార్డు రూ.3వేల కోట్లకు ఇప్పటికే ఒప్పందం చేసుకోవడం జరిగింది. జిందాల్ సంస్థతోబాటు కొరియా నుంచి కె-వాటర్ అనే సంస్థ కూడా ముందుకు వచ్చింది. పది పదిహేను రోజుల్లో ఈ విషయాలలో కొంత పురోగతి వస్తుంది. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఆ శాఖ పద్దుపై మాట్లాడే సమయంలో అన్నీ వివరిస్తారు. ఆ పథకంద్వారా ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రానికి మంచిపేరు వస్తుంది. వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని నూరుశాతం పూర్తిచేస్తామని తెలియజేస్తున్నాను.

ఫీజు రీయింబర్స్‌మెంట్ మీద చాలా అనుమానాలున్నాయని పెద్దలు చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో దానిమీద కొంత రభస కూడా జరిగింది. మార్గదర్శకాల విషయంలో కొంత సంశయం ఉండేది. అపుడు నేను చెప్పలేకపోయాను గానీ ఇపుడు బహిరంగంగా చెబుతున్నాను. స్థానికత ప్రకారం, 371(డి) ఆర్టికల్ ప్రకారం ఉపకారవేతనాలు ఇవ్వాలి. అందరికీ ఇవ్వవచ్చు కదా అని కొందరు చెబుతున్నారు. ఈరోజు వారి స్థానికత ఏదైనా ఇక్కడ చదువుతున్నారు కాబట్టి వారికి ఉపకారవేతనాలు ఇస్తే భవిష్యత్తులో ఉద్యోగాలలో కూడా లైన్‌లో నిలబడతారు. కాబట్టి తెలంగాణ విద్యార్థులు, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని స్థానికులు, స్థానికేతరులు ఎంతమంది ఉన్నారు, ప్రస్తుతం ఎలా జరుగుతున్నదనే విషయంలో అంచనాలు లేవు. పూర్తిగా పరిశీలించిన తరవాత ఒక నిర్ణయానికి వద్దామని అనుకొన్నాం. ఇటీవల కాలంలో పూర్తి సమాచారం అందిన తరవాత గైడ్‌లైన్స్‌లో కఠినంగా ఉండాల్సిన అవసరంలేదు, 371(డి) ఆర్టికల్ ప్రకారం ముందుకెళదామని, అందరికీ ఉపకార వేతనం అందించాలని చెప్పాం. గత నాలుగు సంవత్సరాల బకాయిలు పూర్తిగా చెల్లించాం. జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు ప్రభుత్వం నిరంతరంగా ఉంటుంది కానీ గత నాలుగు సంవత్సరాలుగా బకాయిలున్నాయి. ప్రస్తుతం మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంది, లోటు కూడా లేదు కాబట్టి 2014-15కు సంబంధించి ఇటీవలే ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది. పాత విధానంలోనే ఇస్తారు కానీ రెండు నిబంధనలు విధించాం. ఒకే విశ్వవిద్యాలయం కింద గుర్తింపు పొందిన కళాశాలలు పైరవీలు చేసుకొని ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తుందని ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకొన్నాయి. కాబట్టి ఫ్లాట్ రేటు తీసుకోవాలని సాంకేతికంగా ఆలోచించి నిర్ణయించడం జరిగింది. రాష్ట్రపతి ఉత్తర్వులలోని 371(డి) ఆర్టికల్ ప్రకారం స్థానికతను గుర్తిస్తారు. 371(డి) ఆర్టికల్ ప్రకారం, స్థానికత నిర్ధారణకొరకు అఫిడవిట్ సమర్పించమని ఆదేశించాం. కొత్తగా నిబంధనలు విధించలేదు కానీ గతంలో ఉన్నవాటినే పునరావృతం చేశాం. ఈ సభలో నేనొక హామీ ఇస్తున్నాను. 2014-15 విద్యార్థులకు వీలైనంత తొందరలో నిధులు విడుదల చేస్తాం. వచ్చే సంవత్సరం నుంచి ఒక ప్రణాళిక ప్రకారం ప్రభుత్వానికి భారం లేకుండా కంటిన్యూగా ఇచ్చే పద్ధతిని అమలుచేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**6.00 సా.** అధ్యక్షా, హెల్త్ విషయంలో ప్రతి జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌ను ఏర్పాటు చేస్తామన్నటువంటి విషయంలో, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌కు డబ్బులు కేటాయించామని చెప్పిన విషయంలో తీసుకున్న చర్యల గురించి పెద్దలు అడిగారు. అక్బరుద్దీన్ ఓవైసీ గారు కూడా డక్కన్ హాస్పిటల్ ఇంక్యుబేటర్ లేదని, స్వైన్ ఫ్లూ నివారణ కొరకు, ఇతర వైద్యపరికరాలు కూడా లేవని చెప్పిన మాట కూడా వాస్తవమే. ప్రతి జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌ను, హైదరాబాదులో ఉన్నటువంటి ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ హాస్పటల్‌ను పటిష్టపర్చాలని నిర్ణయం తీసుకున్నాము. వీటిని ఏవిధంగా పటిష్టం చేయాలని ఆలోచించవలసిన అవసరం ఉంది. కాబట్టి, తాత్కాలికంగా ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్‌కు రూ.100 కోట్ల చొప్పున, నిలోఫర్ ఇతర హాస్పటల్స్ కొంత మొత్తాలను, జిల్లా హాస్పటల్స్‌కు రూ.25కోట్ల చొప్పున కేటాయించడం జరిగింది. గతంలో 108,104 వాహనాలు మొత్తం కలిపి 500 పైచిలుకుగా ఉన్నాయి. వాటిలో 100 వరకు డిఫంక్ట్ అయ్యాయి. ఈ ప్రభుత్వం మరో 600 వాహనాలను కొనుగోలు చేసింది. గతంలో ఉన్న వాహనాల సంఖ్యను రెండింతలు పెంచడం వల్ల 108,104 వాహనాలు సంఖ్య 1,000కు పెరగనుంది. ఈ 1,000 వాహనాలు కూడా వచ్చే నెల రోజుల్లో ప్రజలకు సేవలు

అందించడానికి అందుబాటులోకి రాబోతున్నాయి. వీటి వల్ల ప్రజలకు చాలా మేలు జరుగుతుంది. వీటికి సంబంధించిన టెండర్ల ఖరారు చివరి దశలో ఉన్నది. వాహనాలు విడుదల కాగానే జిల్లాలకు పంపించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ, ఏ పథకాలు వస్తాయనే విషయం, ఫైనాన్స్ కమిషన్ చెప్పిన విషయం, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఏ, ఏ పథకాలను కొనసాగించాలనే విషయం మనకు ఇప్పుడు పూర్తిగా అర్థం అయ్యింది. ఈ సంవత్సరం ఆఖరు నాటికి ప్రతి జిల్లాకో సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌ను ఏర్పాటు చేస్తామని, హైదరాబాదులోని ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్‌ను అద్భుతంగా చేస్తామని, అదే విధంగా జీవన్ రెడ్డి గారు చెప్పినట్లుగా నిమ్స్ హాస్పటల్‌లో వెంటిలేటర్‌లు లేవని చెప్పిన విషయంలో, కొంత గ్యాప్ ఉంది. వైద్యశాఖ మంత్రి గారు స్వయాన డాక్టరు గారు, మంచి యువకులు. వారు ఈ విషయంలో ఆలోచించి చర్యలు తీసుకుంటారు. ఈ సంవత్సరం హెల్త్ విషయంలో గణనీయమైన అభివృద్ధి కనబడుతుందని సభ్యులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్‌ల గురించి మంచి సూచనలు చేశారు. రిజర్వేషన్‌లను అమలుచేస్తామని చెప్పిన విషయానికి తప్పకుండా కట్టుబడి ఉన్నాము. ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్‌లను ఇవ్వకూడదని కొంత మంది చెబుతున్నట్లుగా ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్‌లు ఇవ్వడం మంచిది కాదు. ఈ విషయంలో కమిషన్‌ను వేయడం జరిగింది. ఆ కమిషన్‌ను ఆరునెలల్లో నివేదికను ఇవ్వమని కోరాం. రిజర్వేషన్‌లు యాబది శాతం కంటే ఎక్కువైతే సుప్రీం కోర్టు, హైకోర్టులు మనకు అడ్డుపడతాయి. Government is fully conscious of that తమిళనాడు ఏవిధంగా అయితే చేసుకుందో అదే విధంగా మన పద్ధతిలో మనం చేసుకుంటామని చెప్పినాం. ఒకసారి ఆ రిపోర్ట్ రాగానే మనందరం శాసనసభలో తీర్మానం చేసి ముస్లింలను స్పెషల్ కేటగిరి బి.సిలుగా గుర్తించడమా? ఇప్పుడున్నటువంటి బిసిల రిజర్వేషన్‌లు ఏమాత్రం కూడా తగ్గకుండా, వీళ్లకి ఇచ్చే అదనపు కోటాలో ముస్లిం అనే పేరు పెట్టకుండా ఏదో ఒక కేటగిరిగా ఉంచి మన శాసనసభ ద్వారానే తీర్మానం చేద్దాం. శాసన సభ తీర్మానం చేసిన తరువాత క్యాబినెట్ తీర్మానం కూడా చేసి, దానిని తీసుకొని అఖిలపక్షంగా అందరం కలిసి డిల్లికి పోదామని నేను మరొకసారి కూడా చెబుతున్నాను. తమిళనాడు, కర్ణాటక లకు వెసులుబాటు ఇచ్చిన విధంగానే రిజర్వేషన్‌లలో మనకు కూడా వెసులుబాటు ఇవ్వాలని కోరుదాం. ఎస్‌టి, ముస్లిం రిజర్వేషన్‌ల విషయంలో మనందరం కలిసి సాధించుకుందామని మీ అందరికి మనవి చేస్తున్నాను. Government is fully committed. ఆ అంశాన్ని 100 శాతం చేసి తీరుతామని మీకు మనవి చేస్తున్నాను. రహదారుల విషయంలో దాదాపుగా రూ.17వేల కోట్ల నుండి రూ.20వేల కోట్ల ఖర్చు పెట్టాలని నిర్ణయం చేశాం. ఆర్ అండ్ బి రహదారుల కొరకు రూ.10వేల కోట్లు, పంచాయితి రాజ్ రోడ్ల కొరుకు రూ.5,400 కోట్లు, ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉన్నటువంటి బ్రిడ్జిల విషయంలో రూ.2000 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ఈ పనులన్ని కూడా బ్రహ్మండంగా త్వరితగతిన జరుగుతాయి. చాలా వరకు టెండర్లు పూర్తయ్యాయి. వీటన్నింటిని కూడా మీరు చూస్తారని మనవి చేస్తున్నాను. బడ్జెట్ సందర్భంలో we can go for more details. శాసనసభ ద్వారా ఒక విషయాన్ని చెప్పడానికి నేను ఈ రోజు చాలా గర్వంగా, సంతోషంగా ఉన్నాను. అన్నీ అద్భుతాలు.... అని గతంలో కొంత మంది పెద్దలు నన్ను ఎగతాళి చేయడం జరిగింది. పట్టుదల ఉంటే అద్భుతాలు కూడా జరుగుతాయి. అద్భుతం జరగడానికి, అభివృద్ధి జరగడానికి ప్రోగ్రెసివ్ స్టెప్‌గా, సంకేతంగా నేను చేసే ప్రకటన నిలుబడుతుందని మనవి చేస్తున్నాను. గతంలో చెప్పిన విధంగానే నేను శాసనసభ ద్వార నేను మరొకసారి కూడా ఈ విషయాన్ని చెబుతున్నాను. ఈ రోజు మనం మార్చి నెలలో ఉన్నాము. ఈ రోజున మనకు థర్మల్ విద్యుత్ 4,220 మెగావాట్లు, హైడల్ విద్యుత్ 2,100 మెగావాట్లు ఉంది. దీనిలోని హైడల్ విద్యుత్ దేవుడి దయ మీద వర్షాలపై ఆధారపడి ఉంటుంది. ఆంధ్ర రాష్ట్రం వారు శ్రీశైలంలో కరెంటును ఉత్పత్తి చేయకూడదని అనేక కష్టాలు పెట్టడాని మీరు కూడ చూశారు. నేను చంద్రబాబు గారికి ఒక విషయంలో ధన్యవాదములు తెలియజేస్తున్నాను. జీవన్‌రెడ్డిగారు వారి ప్రసంగంలో నాగార్జున సాగర్ నీళ్ల పంచాయితి గవర్నర్ గారి దగ్గర పెట్టినప్పుడు, విద్యుత్ పంచాయితిని మీరు గవర్నర్ గారి దగ్గర పెట్టలేకపోవడం మీ వైఫల్యం కాదా ? అని అడిగారు. మీరు ఆలోచించిన విధంగా ఆలోచిస్తే కర్రక్టే. కానీ, అసలు విషయం మీకు తెలువనందున, మీ ఆలోచన ప్రకారం మీరు చెప్పిన విషయం కర్రక్టే. 100శాతం మీరు రైట్. కానీ, ఇక్కడ మీకొక రహస్యం తెలియాల్సిన అవసరం ఉన్నది. ''పొట్టోడి నెత్తి పొడుగోడు కొడితే, పొడుగోడి నెత్తి పోశమ్మ కొట్టింది '' అనే సామెతను తెలంగాణలో కొన్ని సందర్భాల్లో వాడుతుంటారు. కొన్ని, కొన్ని సందర్భాల్లో మనకు మంచి కూడా జరుగుతుంది. భగవంతుడు, న్యాయం ఉంటే ఆవిధంగానే జరుగుతుంది. మన రాష్ట్రం కొత్తగా ఏర్పడి విద్యుత్ విషయంలో తీవ్ర కొరతను ఎదుర్కొంటున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్‌ను ఫెయిల్ చేయాలని, తెలంగాణ ప్రభుత్వానికి శక్తి, సామర్థ్యాలు లేవని

నిరూపించాలని చంద్రబాబు మనకు కక్షగట్టి విద్యుత్‌ను ఇవ్వలేదు. సీలేరుని లాక్కున్నారు. కృష్ణపట్నం, హిందుజాల నుంచి వచ్చే విద్యుత్‌ను కూడా మనకు ఇవ్వలేదు. ఈ విషయంలో పంచాయితీ పెడితే కేంద్ర ప్రభుత్వం 'నీరజా మాథూర్' కమిటిని వేసింది. ఈ విషయంలో ''మీరు చేసేది తప్పు అని లిఖిత పూర్వకంగా కమిటి ఇచ్చిన ఆదేశాలను ఆంధ్రప్రదేశ్'' పెడచెవిన పెట్టింది, భేఖాతరు చేసింది. కేంద్రం ప్రభుత్వంలో తెలుగు దేశం భాగస్వామిగా ఉన్నందున కేంద్రం కూడా చంద్ర బాబు నంగినంగిగా మాట్లాడుతుంది. అనేకసార్లు కేంద్రానికి మొర పెట్టుకున్నపట్టికి కేంద్ర మంత్రి అసలు సంగతి చెప్పకుండా వేరే మాట్లాడేవారు. ఆవిధంగా చాలా ఇబ్బందులు పడ్డాం. చంద్రబాబు గారి పుణ్యాన, వారు అవలంభించిన అప్రజాస్వామిక, చట్టవ్యతిరేక విధానాల వల్ల దాదాపు రూ.1,500-1,600కోట్ల రూపాయల విద్యుత్‌ను కొనుగోలు చేసి రైతులకు విద్యుత్ సప్లై చేసి వాళ్ల పంటలను కాపాడుకోవడం జరిగింది. ఇప్పటికి కూడా పంటలను కాపాడుతూనే ఉన్నాము. ఇప్పుడు కరెంట్ కోతలు లేవు. విద్యుత్‌ను కొనుక్కుంటున్నాము. కేరళ నుంచి 500మెగా వాట్లను కొనుగోలు చేశాం. ఓపెన్ బిడ్డింగ్ ద్వారా 700 మెగా వాట్ల విద్యుత్ వచ్చింది. దాదాపుగా, ఈ1,300మెగావాట్ల విద్యుత్ మనకు లభించినట్లయితే మనకు విద్యుత్ గ్యాప్ చాలా తక్కువగా రెండు నుంచి మూడు వందల మెగావాట్లు మాత్రమే ఉంటుంది. మనం ఈ కొద్ది గ్యాప్‌ను మేనేజ్ చేసుకోగల్గుతాం. దేవుడిచ్చిన శాయశక్తులను ఉపయోగించి ఈ సంవత్సరం కూడా ఒక్క ఎకరా పంటను కూడా ఎండకుండా ఉంచేందుకు సర్వశక్తులా ప్రయత్నం చేస్తాం. ఈ ఒక్క సీజన్‌లో మాత్రమే కొద్దిపాటి కరెంటు కష్టాలు ఉంటే ఉండవచ్చు. కానీ, భవిష్యత్‌లో ఎటువంటి కరెంటు కష్టాలు ఉండవు. చంద్రబాబు గారు మనకు కరెంటును ఇవ్వకుండా మనకు కొంత మేరకు మేలే చేశారు. వారు ఇప్పుడు ఇస్తాం తీసుకువెళ్లమని చెప్పినా కూడా నేను తీసుకోను. దీనికి కూడా ఒక బలమైన కారణం ఉంది. ఆరోజు మనం కష్టాల్లో ఉన్నప్పుడు ఇస్తే ఆరోజు మహాప్రసాదమని తీసుకునే వాళ్లం. వారు ఆరోజు ఇవ్వకుండా మంచి పని చేశారు. ఒక వేళ వారి 2,500 మెగావాట్లలో మనకు 53శాతం ఇస్తే మన ప్రాజెక్టుల ద్వారా వచ్చే వాటిలో మనం కూడా వారికి వాటా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సంవత్సరాంతానికి మనకు కూడా 2,000మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. వాళ్లు మనకిచ్చే విద్యుత్ ఒక యూనిట్‌కు ఫిక్స్‌డ్ కాస్ట్ కలుపుకొని రూ.7.50 చొప్పున మనం డబ్బులు చెల్లించాలి. మనమిచ్చే విద్యుత్‌కు అన్ని కలుపుకొని ఒక యూనిట్‌కు రూ.3.75 మాత్రమే అవుతుంది. మనం రూ.7.50 చొప్పున ఒక యూనిట్‌ను కొనుక్కొని, మన రూ.3.75 చొప్పున మనది వాళ్లకు ఇవ్వాలి. చంద్రబాబు నాయుడుగారు మనకు ఆరోజు విద్యుత్‌ను ఇస్తే మనం 25 సంవత్సరాల కాలం పాటు ఈ విధంగా మనం మన విద్యుత్‌ను ఇవ్వాల్సిన అవసరం ఉండేది. చంద్రబాబు గారు మనకు విద్యుత్‌ను ఇవ్వకుండ మనలను 25 సంవత్సరాల పాటు ఆ బాధను పడకుండా చేసిందుకు వారికి తెలంగాణ రాష్ట్రం ధన్యవాదములు చెప్పాల్సిన అవసరమున్నది. ఈ సంవత్సరం దాటితే మనమే ముందుంటాం. చంద్రబాబు గారిని, వారి మంత్రులను, ఎమ్మెల్యేలను బాగా చూసుకోవాలని అధికారులకు కూడా ఈ రోజు చెప్పడం జరిగింది. వాళ్ల ఉద్యోగులు 4సంవత్సరాల వరకు ఇక్కడనే ఉంటారంటా, ఆ నాలుగు సంవత్సరాలు వాళ్లు మనకు పర్మినెంట్ టూరిస్టులుగా ఉంటారు. మనం పిఆర్‌సిలో 43 శాతం ఫిట్‌మెంట్‌ను పెంచామని వారు కూడా 43శాతం పెంచారు. వేలాది మంది ఉద్యోగులు వాళ్ల ఖజానా నుంచి జీతాలు తీసుకొని ఆ నాలుగు సంవత్సరాల పాటు హైదరాబాదులో ఖర్చు పెట్టి మనకు టాక్స్ పేయర్స్‌గా ఉంటారు. ఆ ఉద్యోగులను, చంద్రబాబు నాయుడు గారిని కూడా మంచిగా చూసుకోవాలని అధికారులకు చెప్పాను. విద్యుత్ విషయంలో అన్ని ప్రయత్నాలు చేశాం, సఫలీకృతం అవుతున్నాయి, ఇంకా కూడా చేస్తాం. ''మనము ఇప్పుడు మార్చి నెలలో ఉన్నాము. వచ్చే మార్చి నెల తరువాత ఉదయం 9గంటల నుండి సాయింత్రం 6గంటల వరకు ఒకటే స్పెల్‌లో 9గంటలపాటు విద్యుత్ సరఫరా చేయబోతున్నామని మన రైతులందరికి శుభవార్త చెబుతున్నాను, ఇది గౌరవసభ్యులందరికి కూడా గర్వకారణమని మనవి చేస్తున్నాను''. వందకు వంద శాతం ఆ పనిని చేసి తీరుతాం.

(ట్రెజరీ బెంచ్ సభ్యులు ''జైతెలంగాణ'' అనే నినాదాలు చేశారు.)

కరెక్టుగా వచ్చే మార్చి నెల తరువాత మన రాష్ట్రంలో కరెంటు కోతలుండవు. గత సంవత్సరం ఇదే సమయంలో పరిశ్రమలకు రెండు, మూడు రోజులు పవర్ హాలిడేలను ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరంలో ఒక గంట కూడా కోత విధించ లేదు. అలా ఒక గంట పాటు కూడా కోత విధించకుండా ఉండేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ సీజన్‌లో కూడా ఎటువంటి కోతలు లేకుండా చూస్తాం. మనకు కరెంటు సమస్య మొత్తం కూడా మార్చి చివర్లో, ఏప్రిల్ నెలలోనే ఉంటుంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో కరెంటు సమస్యలు లేకుండా ఉండేందుకు ఒళ్లు దగ్గర పెట్టుకొని, రెయింబవళ్లు పని చేస్తాం. కోతలు విధించం. వచ్చే మార్చి తరువాత నుంచి 100 శాతం ఉదయం 9

గంటల నుంచి సాయింత్రం 6 గంటల వరకు ఒకటే స్పెల్‌లో 9 గంటలపాటు విద్యుత్‌ను ఇస్తామని, పొలాల దగ్గరకు రాత్రులు పోయే అవసరముండదని, పాములు, తేళ్లు కుట్టి రైతులు చనిపోయే పరిస్థితి కానీ, కరెంట్ షాకు వల్ల రైతులు మరణించే పరిస్థితి కూడా ఉండదని రైతులకు మనవి చేస్తున్నాను. ఉదయం 9.00-9.05 నుండి సాయింత్రం 6.00-6.15 వరకు విద్యుత్‌ను ఖచ్చితంగా సరఫరా చేసి తీరుతామని రైతన్నలందరికి మనవి చేస్తున్నాను. ఈ రోజు మకు 4,320 మెగావాట్ల విద్యుత్ ఉన్నది. 2018 నాటికి దీనిని 24,575 మెగావాట్లుగా పెంచబోతున్నాము. ఈ షీట్‌లో వివరాలన్నింటిని కూడా పొందుపరిచాం. నేను ఈ షీట్‌ను అన్ని పక్షాల నాయకులందరికి, గౌరవ సభ్యులందరికి కూడా పంపించడం జరిగింది. This we are going to achieve. 2015 సంవత్సరం ముగిసేనాటికి విద్యుత్ 7,779మెగావాట్లకు చేరుకుంటుంది. I want to be on record. దీనిని మేము సాధించి చూపెడుతాము. 2016వ సంవత్సరం పూర్తయ్యే నాటికి 10, 509మెగావాట్ల విద్యుత్ కలుస్తుంది. 2017 వ సంవత్సరాంతానికి 11,345 మెగావాట్లకు చేరుకుంటాం. ఇది హైడల్ విద్యుత్‌కు అదనంగా ఉండేటువంటి విద్యుత్. 2018వ సంవత్సరం పూర్తయ్యే నాటికి 20,633 మెగావాట్ల థర్మల్ విద్యుత్ అందుబాటులో ఉంటుంది. దీనికి అధనంగా మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉంటుంది. అదే విధంగా లోయర్ జూరాల ద్వారా వచ్చే 240మెగావాట్ల విద్యుత్‌ను కూడా కలుపుకుంటే ఇప్పుడున్న హైడల్ విద్యుత్‌కు మరో 300మెగావాట్ల విద్యుత్ కలిసి 2,400మెగావాట్లుగా ఉంటుంది. మెరసి 2018వసంవత్సరం పూర్తయ్యే నాటికి 24,575 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంటుందని చెబుతున్నాను. I am on record. ఎన్నికలకు పోయే ముందు మేము ఇచ్చిన వాగ్దానాన్ని రుజువు చేసి చూపిస్తాం. మరల ఇదే సభలో కూడా మాట్లాడుతానని మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి చప్పట్లు)

కొన్ని విషయాలను మీకుచెబుతాను. మేము ఏమీ చేయలే, మీరు ఏమీ చేయవద్దు. సభ్యులందరు కూడా గమనించాలని ఒక చిన్న మనవి చేస్తున్నాను. పంపిణి సందర్భంలో వచ్చిన సమస్యల వల్ల గవర్నరు గారు వారి ఆలోచన మేరకు తోచిన విధంగా కార్యాలయాలను పంపిణి చేశారు.

**6.15 సా.** అసెంబ్లీ మన తెలంగాణకు ఇచ్చారు. పక్క అసెంబ్లీ ఆంధ్ర వాళ్లకు ఇచ్చారు. ఒరిజినల్ కౌన్సిల్ బిల్డింగ్ ఆంధ్ర వాళ్లకు ఇచ్చారు. మన తెలంగాణ కౌన్సిల్‌కు బిల్డింగు లేదు. సభ జరపాలి కాబట్టి కౌన్సిల్‌ను జూబ్లి హాల్‌లో పెట్టారు. హైదరాబాదు సిటీలో చాల ప్రభుత్వాలు, చాలా పార్టీల వారు హైదరాబాదుకు మేము ఇంత చేశాము, అంత చేశాము, హైదరాబాదును మేమే కట్టామని గొప్పలు చెబుతున్నారు. ఒక జూబ్లీ హాల్ కోల్పోయినందుకు మన గవర్నమెంట్ కావచ్చు, లేక ఆంధ్ర గవర్నమెంట్ కావచ్చు, కలెక్టర్సు కాన్ఫరెన్సు ఎక్కడ పెట్టాలి? దానికోసం ఒక హోటల్ వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది ఇంత చేశాము, అంత చేశామని చెబుతున్నారు. డిజిపిలకు, ఛీఫ్ సెక్రటరీకి, ఒక డిజిగ్నేటెడ్ క్వార్టర్ లేదు. ప్రిన్సిపల్ సెక్రటరీలు 1950లో కట్టిన క్వార్టర్సులో పంజాగుట్టలో ఉంటున్నారు. ఎర్రమంజిల్ క్వార్టర్సు 1958, మలక్‌పేట క్వార్టర్సు 1953, పాటిగడ్డ 1960 సంవత్సరాలలో కట్టారు. అన్నీ సుమారు 55 సంవత్సరాల క్రింద కట్టిన ప్రభుత్వ క్వార్టర్సు. అవి కూలిపోయే స్థితిలో ఉన్నాయి. కొన్ని క్వార్టర్సు పెచ్చులూడుతున్నాయి. ఇదేమి హైదరాబాదు? హైదరాబాదులో ఎటువంటి పరిస్థితులున్నాయి? రెవ్యూ మీటింగ్సుకు పిలుస్తారు. జానారెడ్డిగారు, జీవన్ రెడ్డిగారు, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు, గీతారెడ్డి గారు మంత్రులుగా పని చేశారు. చాలా మంది అనుభవజ్ఞులున్నారు. అధికారులను మీటింగ్సుకు పిలిస్తే వస్తారు. ఫైల్ ఏదని అడిగితే ఆఫీసులో ఉందని చెబుతారు. వాళ్లవాళ్ల ఆఫీసులు మసబ్‌ట్యాంక్, సికింద్రాబాదులో, నాంపల్లిలో ఉందని చెబుతారు. అందుకని కమల్‌నాధన్ కమిటీ పూర్తి విభజన చేసిన తరువాత తెలంగాణలో ఎంతమంది ఉద్యోగస్తులుంటారు, సెక్రటేరియట్‌కు ఎంత వైశాల్యం కావాలి , మొత్తం హెచ్‌ఓడిలకు ఎంత వైశాల్యం కావాలి అనే వివరాలు విపులంగా వస్తాయి. వారందరికీ ఒకే చోట కార్యాలయాలు నిర్మించాలని, మంత్రులూ, ముఖ్యమంత్రి కార్యాలయాలు అన్నీ ఒకే చోట ఉంటే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, అవన్నీ కొత్త జాగాలో నిర్మిద్దామని ఆలోచన చేస్తుంటే దానిని విమర్శిస్తున్నారు. ఐపిఎమ్, పోలీసు శాఖ, విద్యుచ్ఛక్తికి సంబందించి ప్రత్యేకంగా బిల్డింగ్సున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట ఉంటే క్షణాలలో పనులు అయిపోతాయి. వచ్చిన వారికి కూడా ఏమీ ఇబ్బంది లేకుండా ఇంటర్‌కమ్‌లలో క్షణాలలో పనులు జరుగుతాయి. సెక్రటేరియట్ కొత్త జాగాలో నిర్మిద్దామంటే దాని మీద కథనాలు, వ్యాఖ్యానాలు చేస్తున్నారు. అధికారులందరూ ఒకే చోట ఉంటే అది తప్పు విశ్వాసమా? ప్రజలకు వెసులుబాటు వస్తే అది తప్పు విశ్వాసమా? ఉన్న సెక్రటేరియట్‌కు కొంత వాస్తు దోషమని చెబితే, దానికి కూడా కొన్ని మీడియా సంస్థలు వాస్తు లేదని అక్కడికి పోతరా అనే తప్పుడు ప్రచారం, అన్‌డిజైరబుల్ ప్రచారం చేసి చెబుతున్నారు. మీరు చేయలేదు. కాని మేము చేస్తాము. వంద

శాతం కొత్త సెక్రటేరియట్‌ను అద్భుతంగా నిర్మించి చూపిస్తాము. ఇదే బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించాము. బ్రహ్మాండమైన సంస్థలకు ఇచ్చి సంవత్సరన్నర లోపు అద్భుతమైన సెక్రటేరియట్ నిర్మించి చూపిస్తాము. అక్కడే హెచ్ఓడిలు ఉండే విధంగా చూస్తాము. క్వార్టర్సు అన్నీ కడతాము. ప్రిన్సిపల్ సెక్రటరీలకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు బ్రహ్మాండమైన క్వార్టర్సు కట్టాలని నిర్ణయం తీసుకున్నాము. అవసరమైతే వాటిని డెమోలిష్ చేసి కడతామని తెలియ చేస్తున్నాను.

మనకు రవీంద్రభారతి ఎప్పుడో కట్టారు. ఒక మంచి హాల్ కావాలి. తెలుగు లలిత కళాతోరణం ఉంది. కాని అది సంవత్సరానికి 40 రోజులు మాత్రమే ఉపయోగం పడుతుంది. వర్షాకాలం, ఎండాకాలం పనికి రాదు. చలికాలం మాత్రమే పనికి వస్తుంది. వాటర్ గ్రిడ్ మీద రెవ్యూ పెట్టాను. జెఎన్‌టియూ ఆధ్వర్యంలో పెట్టాను. ఇరిగేషన్, అగ్రికల్చర్ మీద మీటింగు పెట్టాము. ప్రభుత్వానికి ఒక ఆర్ట్, కల్చర్‌తో కూడుకున్న బిల్డింగ్సు లేవు. ఒక్క జూబ్లీ హాల్ మిస్ అయితే కలెక్టర్సు కాన్ఫరెన్సు ఏర్పాటు చేయడానికి హాలుకు దిక్కు లేదు. ఫైవ్‌స్టార్ హోటల్‌కు వెళ్లాలి లేదంటే టెంటు వేసుకుని కూర్చోవాలి. తెలంగాణ రాష్ట్రానికి తెలంగాణ కళలు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రస్ఫుటించే విధంగా తెలంగాణ కళాభారతి అద్భుతమైన ఆర్కిటెక్చర్‌తో కట్టాలని నిర్ణయించి, ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించాము. నూతన సెక్రటేరియర్ నిర్మాణం చేస్తాము. పరిపాలన సౌలభ్యం ఉండేలా చూస్తాము. అధికారులకు క్వార్టర్సు కడతాము. తెలంగాణ కళాభారతి కూడా కళ్లు జిగేల్‌మనే విధంగా హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చేస్తాము.

కొంతమంది సభ్యులు ఇండస్ట్రీస్ క్లోజ్ అయ్యాయని మాట్లాడారు. నాయిని నర్సింహారెడ్డిగారు ఎక్కని కొండ లేదు, మొక్కని బండ లేదు. నాదగ్గరకు చాలాసార్లు వచ్చారు. ఒసిటిఎల్ గురించి, సిరిపూర్ కాగజ్‌నగర్ గురించి చాలా ప్రయత్నం చేశాము. సిర్‌పూర్ కాగజ్‌నగర్ మిల్‌వారిని పిలిపించాము. నాలుగైదు సార్లు పిలిచి, పవర్ బిల్సు డిఫర్‌మెంట్ ఇమ్మని అడిగితే ఇచ్చాము. బ్యాంకు లోను టై అప్ చేశాము. కలప కావాలన్నారు డిఎఫ్ఒతో చెప్పి ప్రేటులో ఇవ్వమని చెప్పాము. అయినా పారిపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం చైనా నుండి పేపర్ ఇంపోర్టు చేయడం వల్ల ఇండియన్ పేపర్ ఇండస్ట్రీ మొత్తం సఫర్ అవుతుంది. ఆ పాలసీ మార్చక పోతే తామేమి చేయలేమని, అది సెంట్రల్ పాలసీ ఆ విధంగా ఉందని, దానిని మార్చాలని అధికారులు చెప్పడం జరిగింది. నేను, ప్రధానమంత్రిగారిని కలిసినప్పుడు కూడా దీని గురించి చెప్పడం జరిగింది. దీని గురించి ఆలోచించమని చెబితే, తప్పకుండా పరిశీలిస్తామని ప్రధానమంత్రిగారు చెప్పారు.

ఒసిటిఎల్ గురించి నేను, నాయిని నర్సింహారెడ్డిగారు కలిసి శక్తివంచన లేకుండా ప్రయత్నం చేశాము. అది పూర్తిగా ప్రయివేటు ఇండస్ట్రీ. ఆ పరిశ్రమ మూత పడలేదు. స్థానిక పిల్లలను తీసి వేయడం వల్ల, వారిని పిలిచి చెప్పాము, పద్ధతి కాదని చెబితే, వారిని పెట్టుకుంటామని, రెక్టిఫై చేసుకుంటామని చెప్పారు. ఆ ఇండస్ట్రీ క్లోజ్ కాలేదు, తప్పకుండా కొనసాగిస్తామని మనవి చేస్తున్నాను. ఎన్ఎస్ఎఫ్ గురించి పెద్దలు చెప్పారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ తీసుకోమని గతంలో శాసనసభ సంఘం కూడా సిఫారసు చేసింది, కాని తీసుకోలేదు, ఎందుకు తీసుకోలేదు మీకు తెలుసు. డెఫినెట్‌గా తీసుకుంటాము. తీసుకుని మా రైతులకు శుభవార్త చెబుతాను.

బిజెపి ఎమ్‌పి గోకరాజు రంగరాజు ఇవ్వవలసిన డబ్బు ఇవ్వడం లేదు, అదనంగా మనం కొంత కావాలంటే టన్నుకు రూ.340 చొప్పున మంజూరు చేశాను. ఆ ఇండస్ట్రీ గురించి పోచారం శ్రీనివాసరెడ్డిగారు, పద్మా దేవేందర్ రెడ్డిగారు, షకీల్ అహ్మద్‌గారు, విద్యాసాగర్ రావుగారు అందరూ కలిసి నాదగ్గరకు వచ్చారు. అదనపు డబ్బులు శాంక్షన్ చేశాము. జీవన్‌రెడ్డిగారి నియోజకవర్గంలో సభ పెడితే మరల రైతులు అడిగారు , వారి వద్దనున్న బాండ్లు చూపించారు. హామీ ఇచ్చాము. లక్ష్మణ్‌గారిని కోరుతున్నాను. ఆయన బిజెపి ఎమ్‌పి, ఆయనిచ్చే డబ్బుల మీద ఒత్తిడి పెట్టండి, గవర్నమెంట్ ఇచ్చే డబ్బులు ఇచ్చింది. ఫలానా ప్రభుత్వం చర్యలు తీసుకొని అయినా బిల్సు ఎన్స్యూర్ చేస్తాము, పేమెంట్ చేస్తాము. ఆ డబ్బులెన్నో లెక్క పెట్టి ఆల్ పార్టీ మీటింగ్ పిలుస్తాము, దానిని వాపస్ తీసుకుంటాము, కాని గవర్నమెంట్ ద్వారా నడపం, ఇదే బ్యూరోక్రాట్సుతో ఇబ్బంది అవుతుంది. తెలంగాణ రైతులకు కానుకగా ప్రభుత్వం కొంత శాతం పెట్టుకొని ఈక్విటీ పెట్టుకొని రైతులకే హ్యాండోవర్ చేస్తాము. మెట్‌పల్లి రైతులకు మెట్‌పల్లి ఫ్యాక్టరీ, బోధన్ రైతులకు బోధన్ ఫ్యాక్టరీ, మెదక్ రైతులకు మెదక్ ఫ్యాక్టరీ, జహీరాబాదు రైతులకు జహీరాబాదు ఫ్యాక్టరీ ఇస్తాము. రైతులను తీసుకొని నడుపుకోమని చెప్పాము.

రైతులను తీసుకొని వ్యవసాయ శాఖమంత్రిగారు మహారాష్ట్రకు వెళ్లి అక్కడ ఇండస్ట్రీస్ చూసి వచ్చారు. అక్కడ ఇండస్ట్రీస్ బాగా నడుస్తున్నాయి. రైతులే శ్రద్ధ వహిస్తే జరుగుతుంది తప్ప గవర్నమెంట్ ఒకటే అయితే జరగదని చెప్పాము. రైతులందరినీ తీసుకొని మంత్రిగారు వెళ్లి వచ్చారు. రైతులందరూ మొన్ననే ఇంటికి వచ్చారు. బడ్జెట్ సమావేశాల తరువాత అఖిల పక్ష సమావేశానికి పిలిచి తప్పకుండా ఎన్ఎస్ఎఫ్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని రైతులకు దానిని

హ్యాండోవర్ చేస్తాము. మీరందరూ సలహాలు, సూచనలు ఇవ్వండి, ఆ ప్రకారం తెలంగాణ రైతులకు ఇచ్చి వారే నిర్వహించుకునేలా చేద్దాం, మంది పెత్తనం అవసరం లేదు, వారే ఫ్యాక్టరీని నిర్వహించుకుంటే వారే బాగుపడతారు. కాబట్టి రైతులకే హ్యాండోవర్ చేయాలని నిర్ణయించుకున్నాము. బడ్జెట్ సందర్భంగా చాల క్లారిఫికేషన్స్ ఉంటాయి.

కరువువిషయానికి వస్తే మన సభ్యుల యొక్క పద్ధతి మారాలి. ఎందుకంటే ఇంతకుముందున్న కరువు ఇప్పుడు లేదు. మార్కెట్‌లో ఎక్కువ ధాన్యం వస్తుంది. మనం సంపూర్ణంగా రూ.1000లు, వికలాంగులకు రూ.1500 పెన్షన్ ఇస్తున్నాము. గతంలో రేషన్ బియ్యం నాలుగు కేజీలు ఇచ్చారు. ఇప్పుడు ఆరు కేజీల చొప్పున కుటుంబంలో ఎంతమంది ఉన్నా బియ్యం ఇస్తున్నాము. ఫెసిలిటీస్ చాలా ఇస్తున్నాము. మనం గొప్పకు పోయి కరువు మండలాలు ప్రకటించినా, కేంద్రం రూపాయి ఇవ్వదు . ఫైనల్‌గా బీమా విషయంలో కరువు మండలాలు ప్రకటించే విషయంలో శాసనసభలో చర్చ పెట్టాలని అనుకున్నాము. వ్యవసాయ శాఖమంత్రిగారు నిన్ననే నన్ను అడిగారు. వాస్తవాలు తెలుసుకొని, ఫ్యాక్ట్సు సభ్యుల ముందు పెట్టి ఫైనల్ డెసిషన్ తీసుకొని, పంటల బీమా విషయంలో శాసనసభ తీర్మానం చేయవలసిన అవసరం ఉంది. కరువు విషయంలో ఫైనల్ నిర్ణయం తీసుకోవలసి ఉంది. సభ్యులు సూచనలిస్తే తీసుకుందాము. డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి కాంటింజెంట్ ప్లాన్ తీసుకొని సభ ముందు పెడతాము. దాని గురించి ఆలోచించుకొని ముందుకు పోదాము. దయచేసి గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఏకగ్రీవంగా పాస్ చేద్దామని తెలియ చేస్తూ సెలవు తీసుకుంటాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా ప్రకటించడాన్ని గురించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. ప్రాణహిత , చేవెళ్ల ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి 152 మీటర్ల ఎత్తుతో నిర్మాణం చేయాలని ఏదైతే తలపెట్టడం జరిగిందో, దాని వల్ల మహారాష్ట్రలో వాస్తవంగా ముంపుకు గురయ్యేది కేవలం 1800 ఎకరాలు మాత్రమే, మనం 152 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పుడు మాత్రమే 5.11 టిఎంసి వాటర్ స్టోరేజ్‌కు అవకాశం ఉంటుంది. రోజుకు 1.2 టిఎంసి వాటర్ లిఫ్టు చేయడానికి అవకాశం ఉంటుంది. 160 టిఎంసి నీటిని పూర్తి స్థాయిలో లిఫ్ట్ చేయగలుగుతాము. యావత్ ఉత్తర తెలంగాణా ప్రాంతం అంతా ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుపై ఆధారపడి ఉంది. ముఖ్యమంత్రిగారు ఈ రెండు ప్రాజెక్టుల ఎత్తుకు సంబంధించి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఏడు మండలాలను ఆంధ్ర రాష్ట్రం కాజేసింది. మన ఆలోచన తెలియ చేయకుండానే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేసినా లేక మీ గుడ్ ఆఫీసెస్ ఉపయోగించి, మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వం కాబట్టి 152 మీటర్లకు స్టిక్‌ఆన్ అయితే పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంటుందనే అభిప్రాయంతో ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుల 152 మీటర్లతో కొనసాగించాలని కోరుతున్నాను.

**6.30 సా.** గత సమావేశాలలో వ్యవసాయ శాఖామాత్యులు, హార్టికల్చర్ ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి 15 రోజులలో నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ఇప్పటికీ మూడు నెలలు గడిచింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కరీంనగర్ వచ్చినప్పుడు అగ్రికల్చర్ ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి, చొరవ తీసుకొని, నిధులు రిలీజ్ చేయించారు కాబట్టి హార్టికల్చర్ ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో కూడా చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. ఆసరా పెన్షన్స్‌కి సంబంధించి లబ్ధిదారులకు పెన్షన్లు అందించాలి. భర్తలు వదిలేసిన మహిళలు గ్రామాలలో చాలా మంది ఉన్నారు. రాష్ట్రం మొత్తం కలిపినా కూడా లక్షమంది కంటే ఎక్కువ ఉండరు. విడాకులు పొందిన మహిళలకు ఆసరా పథకం ద్వారా పెన్షన్లు ఇప్పించాలని కోరుతున్నాను. హైకోర్టు విభజనకు సంబంధించి కూడా చర్య తీసుకోవాలి. ప్రస్తుతం మన రాష్ట్రంలో న్యాయవ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. రాష్ట్రాన్ని అయితే ఏర్పాటు చేసుకోగలిగాము. హైకోర్టు విభజనకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తగు రీతిలో స్పందించకపోవడంతో జాప్యం ఏర్పడుతుంది. చంద్రబాబు నాయుడు గారు రెండు కళ్ల విధానం అని చెబుతున్నారు. మనకు ఆటంకాన్ని కలిగిస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తారా లేక ఏ విధంగా చేస్తారో చెయ్యండి. హైకోర్టు విభజన అనేది అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని హైకోర్టు విభజనకు సంబంధించి సత్వరమే పరిష్కారం చెయ్యాలని కోరుతున్నాను. అవసరమైతే తీర్మానం చెయ్యండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, జీవన్‌రెడ్డి గారు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ గురించి చెప్పారు. ఈమధ్యనే నేను మహారాష్ట్రకు వెళ్లి వచ్చాను. ఒక మాటను నేను బడ్జెట్ సందర్భంగా చెబుదామనుకుని నేను ఎక్కువ చెప్పలేదు. తెలంగాణలో కొన్ని ప్రధాన ప్రాజెక్టులున్నాయి. ఉత్తర తెలంగాణకు సంబంధించి ప్రాణహిత చేవెళ్ల ప్రధాన ప్రాజెక్టు. దక్షిణ తెలంగాణకు సంబంధించి పాలమూరు ఎత్తిపోతల పథకం, నల్గొండ జిల్లాలో నక్కలగండితోబాటు ఎస్ఎల్‌బిసి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నటువంటి నెట్టెంపాడు ప్రాజెక్టులను పూర్తి

చేసుకోవలసిన అవసరం ఉంది. లోయర్ పెన్‌గంగ, లెండి వంటి ప్రాజెక్టులను కూడా పూర్తి చేసుకోవాలి. సమైక్య రాష్ట్రంలో మనకు నీళ్లు ఇవ్వాలని చాలా ప్రాజెక్టులను పట్టించుకోలేదు. మనకు నీళ్లు రాకూడదని చాలా ప్రాజెక్టులు పెట్టారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు చాలా ఆర్భాటం చేసి పునాదులు వేశారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారు. రూ. 35,000 కోట్లు కాంట్రాక్ట్ లెటవుట్ చేశారు. నేను మహారాష్ట్రకు వెళ్లాను. ఆ రోజు జరిగిన ఒప్పందం ఏమిటంటే, ఇద్దరు ముఖ్యమంత్రులు చేసిన సంతకం ఏమిటంటే, ఇంజనీర్లతో కమిటీ వేశారు, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ మేరకు అంగీకారం ఉంటుందన్నారు. ఫైనల్‌గా సంతకం పెట్టలేదు. తెలంగాణ వాళ్లు ఎత్తిపెట్టారు. వాళ్లు ఒప్పుకోలేదు. ఇది పరిష్కారం కాదు అనుకున్నారు. నేను ప్రత్యామ్నాయం ఏమిటని ఆలోచించాను. మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్పష్టంగా ఒక మాట చెప్పారు. మీకు కేటాయించిన 160 టీఎంసీల కంటే 5 టీఎంసీల నీటిని ఎక్కువ తీసుకెళ్లండి, మాకు అభ్యంతరం లేదు అన్నారు. అంటే మహారాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణకు నీళ్లివ్వడానికి ఫేవర్‌గా ఉంది. ఆ విషయంలో డిస్ప్యూట్ లేదు. తొంభై శాతం సమస్య మనకు పరిష్కారమైనట్లే. నిధుల గురించి ఆలోచించాలి. ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు గారికి దానిపై అనుమానాలు వచ్చి, దీనిని ఏవిధంగా చెయ్యాలి, ఏమి చెయ్యాలి అని ఆలోచించారు. డిజైన్‌లోనే అనేక లోపాలున్నాయి అధ్యక్షా. రీఇంజనీరింగ్ ఎట్లా చెయ్యాలి, ఖర్చు సంగతి ఏమిటి అని రెండు మూడు రోజుల పాటూ నేను, ఇరిగేషన్ మినిస్టర్ గారు, విద్యాసాగర్ రావు గారు సానుకూలంగా చర్చించాము. వ్యాప్కో అనే భారత ప్రభుత్వ సంస్థ బేసిక్‌గా సర్వే చేసింది. ఆ సంస్థ అధికారులను పిలిపించాము. మాకు అసెంబ్లీ సమావేశాలున్నాయి, అసెంబ్లీలో దీని గురించి మేము చెప్పవలసి ఉంది, మీరు సత్వరమే రిపోర్ట్ ఇవ్వండి అని చెప్పాము. ఇది చాలా ఇంపార్టెంట్ ప్రాజెక్ట్ అని చెప్పారు. దానికి వారు అంగీకరించి, కొంతమందిని డెప్యూట్ చేసారు. రేపు ఉదయం వాళ్లు సైట్‌కి సర్వేకి వెళ్తున్నారు. ప్రత్యామ్నాయ సైట్ ఏమిటి, ఈ సైట్ ఏమిటి అని చూస్తారు. రేపు ఉదయం వెళ్తాము, మాకు హెలికాప్టర్ కావాలి అంటే అరేంజ్ చేసాము. ఎంత సేపూ ముఖ్యమంత్రి, మంత్రులు హెలికాప్టర్లలో తిరగడం కాదు, అవసరమైనప్పుడు దానిని ఉపయోగించాలి అని వారికి హెలికాప్టర్‌ను హైర్ చేసి ఇచ్చాము. వారు హెలికాప్టర్‌లో వెళ్లి స్థల పరిశీలన చేసి ఒక నిర్ధారణకు వస్తారు. త్వరలోనే నేను రెండు సమావేశాలు శాసనసభ్యులతో ఏర్పాటు చేస్తాను. వీలుంటే సమావేశాలు పూర్తి అయ్యేలోపు పెట్టుకుందాము. వీలు కాకపోతే సమావేశాలు అయిన వెంటనే పెట్టుకుందాము. ఉత్తర తెలంగాణ శాసనసభ్యులు, ప్రాణహిత చేవెళ్లకు సంబంధించిన శాసనసభ్యులెవరైతే ఉన్నారో, పార్టీలకు అతీతంగా, వారితో సమావేశం జరుపుతాము. అదే విధంగా పాలమూరు ఎత్తిపోతల పథకానికి సంబంధించి, ఆల్మట్టి నుండి నీళ్లు తెచ్చుకోవాలన్నా, నారాయణపూర్ నుండి నీళ్లు తెచ్చుకోవాలన్నా కర్నాటక ప్రభుత్వం రెడీగా ఉంది. ఎక్కడ నుండి లిఫ్ట్ చేసుకుంటే బాగుంటుంది, అసలు ఏ విధంగా పథకం రూపకల్పన జరిగింది అనే వివరాలు తెలియాలి. నక్కలగండి, ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు ఎత్తిపోతల పథకం కొత్తవి. వీటికి ఖచ్చితంగా ప్రాధాన్యత ఉంటుంది. ఇప్పుడు నేను చెబుతున్న రూ. 2 లక్షల 25 వేల కోట్ల రూపాయల ప్లాన్డ్ డబ్బు ఏదైతే ఖర్చుపెట్టబోతున్నామో డెఫినెట్‌గా ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద including mission kakatiya రాబోయే రోజులలో డెబ్బై, డెబ్బై అయిదు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నాము. ఇది ఆషామాషీ విషయం కాదు. కాబట్టి అందరం కలసి కూర్చొని సమగ్రంగా ఆలోచించాలి. ఏది నిజంగా తెలంగాణకు లాభదాయకం అనేది ఆలోచించాలి. పొరపాటు చేస్తే దెబ్బకొడుతుంది కాబట్టి పొరపాటు చేయకుండా దానిపై నిర్ధారణ చేద్దాము. నిపుణులను కూర్చోపెడదాము. వ్యాప్కో సంస్థ అధికారులతో మాట్లాడదాము. మన మేధస్సును రంగరిద్దాము. అందరం కలసి ఇంప్లిమెంట్ చేద్దాము.

అధ్యక్షా, హార్టికల్చర్ సబ్సిడీకి సంబంధించి ప్రాసెస్ జరుగుతుంది. నాకు తెలిసి ఈ నెలలో నిధులు ఇస్తారు. లేదంటే వచ్చే నెలలో ఇస్తారు, కొత్త బడ్జెట్ ఆటోమేటిక్‌గా వచ్చేస్తుంది. ఆ ప్రోగ్రామ్ స్పీడ్ అందుకుంటుంది. ఈ సమ్మర్ అంతా జరుగుతుంది. హైకోర్టుకు సంబంధించి వారు మాట్లాడారు. మేము చాలా ప్రయత్నాలు చేస్తున్నాము. తమరు కూడా న్యాయవాది. దీని గురించి ఎక్కడ పడితే అక్కడ మాట్లాడలేము. నాకు తెలిసి పది, పదిహేను రోజులలో ఒక మంచి మాట వింటామేమోనని ఆశతో ఉన్నాను. కొన్ని పరిణామాలు జరిగాయి. తమరికి కావాలంటే వ్యక్తిగతంగా చెబుతాను. ఆసరా పథకానికి సంబంధించి అన్‌లిమిటెడ్‌గా వెళ్తున్నారు. భర్తలు వదిలేసిన వారిని గురించి ఆలోచించమని చెప్పారు. దాని గురించి పరిశీలన చేద్దాము. నేను కొన్ని చోట్లకు వెళ్తే కొంతమంది చెప్పారు, ఉద్యోగస్తుల తల్లిదండ్రులున్నారు, వారు తల్లిదండ్రులకు డబ్బు పంపించడం లేదన్నారు. ఇంక దానికి లిమిట్ ఎక్కడుంది అధ్యక్షా? ఇంక ఇంటికి వెయ్యి రూపాయలిస్తే పోతుంది కదా, ఈ పంచాయతీ అంతా ఉండదు. ఇంక ఆసరా పథకం ఏమి ఏడ్చింది? దానికొక అర్థం ఏమి ఏడ్చింది? మనం ఒక ఎకనామిక్ క్రైటీరియా పెట్టుకున్నాము. మనం చాలా వెసులుబాటు ఇచ్చాము. గతంలో వార్షిక ఆదాయం

సీలింగ్ రూ. 65,000-70,000 ఉండేది. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలలో లక్షా యాభై వేల రూపాయల ఆదాయం, అర్బన్ ప్రాంతాలలో అయితే రెండు లక్షల రూపాయలు అని సీలింగ్ పెట్టాము. పెన్షన్ పొందటానికి అర్హత ఉన్న సీలింగ్‌ను మూడు రెట్లు పెంచాము. గత ప్రభుత్వాలు పెట్టిన దానికంటే మూడు రెట్లు పెంచాము. వ్యవసాయ భూములకు సంబంధించి జోగురామన్న గారు, ఇతర మినిస్టర్లు పట్టుబట్టారు. రెండున్నర ఎకరాలే సీలింగ్ ఉండేది, రెండున్నర ఎకరాల పైబడి ఉంటే, కార్డు ఇవ్వరు. దానిని ఏడున్నర ఎకరాలు చేశాము. ఇంత లిబరల్‌గా ఉన్నాము. అందుకనే సంఖ్య పెరిగింది. అనర్హులకు ఇవ్వకుండా అర్హులకు ఇచ్చాము. ఎక్కడైనా అనర్హులకు ఇచ్చి ఉంటే మా దృష్టికి తీసుకురండి, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అధికారులను సస్పెండ్ చేస్తాము. కఠినమైన చర్య తీసుకుంటాము. మనం ఎవ్వరూ ఇంటర్‌ఫియర్ కాలేదు. ఆ పాపం ప్రభుత్వానిది, శాసనసభ్యులది కాదు. ఆ పాపం అధికారులదే. ఏ శాసనసభ్యుని దృష్టికి అలాంటి విషయం వచ్చినా దయచేసి చెప్పండి, వారిపై కఠిన చర్యలు తీసుకుందాము. అదే విధంగా అర్హులు మిగిలిపోతే కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. నేను దయచేసి అందరి శాసనసభ్యులను అభ్యర్థిస్తున్నాను. ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే, we are ready to give. అది ఏ మండలమైనా, ఏ తాలుకా అయినా, ఏ పార్టీ ఎంఎల్ఏ అయినా ఉండనివ్వండి, ఎవరైనా ఉండనివ్వండి అర్హులు కనుక ఉంటే you please bring it to the notice of the Government. We are ready to extend the facility.

یہ figure میں نے بتایا ہے وہ بھی میرے خیال سے صحیح نہیں ہوگا۔ آپ کو جو figure ملا ہوگا وہ updated نہیں ہوگا۔ جو بھی figure ہے، میں دو تین دن میں آپ کو مکمل طور پر کتنے اقلیتوں کو پنشن مل رہا ہے، 100% میں ہر ضلع اور شہر سے منگوا کر میں آپ کو بھیج دوں گا۔ میں personally آپ کو دے دوں گا، اس کے بارے میں اگر ہم نے کچھ غلط کیا تو اس کے لئے I stand for correction. اس میں کوئی بات نہیں ہے، اگر کچھ ہو تو ضرور ہم آپ کو figure دیں گے، اور ساتھ ہی ساتھ میں آپ کو یقین دلانا چاہتا ہوں کہ اگر مسلمانوں کو کم تعداد میں پنشن ملے ہیں، ہم کیا کوشش کر سکتے ہیں، جو بھی strategy کو بنائیں گے اور پوری کوشش کر کے ان کو انصاف دلائیں گے، اس میں آپ کو کوئی شک کی ضرورت نہیں ہے۔

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I would like to seek few clarifications from the Hon'ble Chief Minister Saheb. Let the Chief Minister clarify on the total amount of assistance that the Telangana State would get vis-à-vis Andhra Pradesh under 14th Finance Commission from the Union Government in the next five years.

I would also like to have clarification whether the TRS Government is fully satisfied with what the state is getting under the 14th Finance Commission. What will the state government do to cope up with the situation following the scrapping of half-a-dozen central schemes and change of patter of assistance in 24 other central schemes?

When will the state government constitute the Telangana State Official Languages Commission and nominate an Urdu knowing person as a Member? Because ..

اردو کے ساتھ مسلسل نا انصافی ہوتی رہی ہے، اردو داں کا مقام نہیں ملا، اور ڈی ایس سی recruitment میں اردو جاننے والے بچوں کو ایس سی اور ایس ٹی کے لئے جو پوسٹس reserve کئے جاتے ہیں ان کو de-reserve کرنے کا کوئی عمل ہے 2011-12 سے آج تک نہیں ہوا، جس کی وجہ سے کئی اردو مدارس و کالجس میں اردو پوسٹس خالی ہیں تو میں حکومت سے چاہوں گا کہ وہ جلد ہی اس پر غور کر کے کوئی فیصلہ لے تا کہ اردو کا نقصان نہ ہو جائے۔

I would also like to know as to when the government will issue applications for fresh post-matric scholarships and fee reimbursement and renewal for the current academic and financial year. When will these students get the post matric scholarships and fee reimbursement for the current financial and academic year? Sir, the Government had formulated guidelines and called for applications for the subsidy on bankable loans for minorities. Will the Government reconstitute the enquiry commission by appointing a retired judge to go into the issue of enhancing the reservation for backward Muslims to 12%? I make the demand of appointing a retired judge because he can suggest for overcoming the legal problems that are likely to come up before the Commission.

I would also like to know the steps taken up by the government to ensure the implementation of existing 4% reservation to Muslim Minorities under BC-E category in letter and spirit, especially in admissions to professional courses and while making recruitment in Government Departments. Further, our party has made a demand of conducting all the Government recruitment examinations in Urdu language so that Muslim Minorities can attempt it effectively.

سرکاری ملازمتوں کے لئے اردو میں بھی امتحان لکھنے کی اجازت دینے کا ہمارا مطالبہ ہے۔ اس تعلق سے میں چیف منسٹر صاحب سے جواب چاہوں گا۔

I would like to know the steps taken by the Government to implement the Right to Education Act in the state, which would ensure that the poor children in the neighborhood will get admissions in the private schools. This is very important. When will the Government initiate the measures to fill over one lakh vacancies in the Government Departments in the state? In my speech, I had brought to the notice of the Government about the pending mess charges of Osmania University students, which amounts to Rs.7-00 crores and requested to waive the same. The Hon'ble Chief Minister has not replied to it.

Further, the Hon'ble Chief Minister has not replied about the steps taken to complete Outer Ring Road Project, Metro Rail project, MMTS Phase-II, Krishna Water Supply Phase III, Godavari Water Project, Old City Package, and Charminar Pedestrian Project etc.

I request the Government not to increase the property tax in GHMC area and also converting residential properties into commercial. I also spoke about the hike in VAT on various items, especially on clothes, gold and hospitals.

I also appreciate the statement given by the Chief Minister regarding distribution of pensions. But I would like to come on record through you to Hon'ble Chief Minister. Sir, the Chief Minister is a learned man, elderly man and experienced man but I am not a learned man and I am not really an experienced person. But I try my level best that whenever I come to the House, I will come with right and proper information. If I do not have any information, I would prefer not to talk on that subject. The figures, which I had given to this august House, are taken from the website of the state Government and they are not my figures. If there is anything wrong in the figures mentioned by me then action should be taken against the officials who are monitoring and managing the state government website. I do not know as to whether there is any other website from which the Hon'ble Chief Minister is quoting the figures. But the figures are really shocking. Through you, I would like to bring to the notice of the Chief Minister and he can verify and find out the truth. In Nalgonda only 338 Minorities are given pensions and no Muslim is given pension for the month of February, 2015. In Karimnagar also only 1010 Minorities are given pensions but no Muslim was included in that figure.

Sir, in Warangal to which the Hon'ble Deputy Chief Minister's represent there are only 244 Minorities but no Muslim received the pension. If I have to go again to Khammam only 727 Minorities and not a single Muslim got the pension. These are not my figures. If we check up the figures in Nizamabad district, where the daughter of Hon'ble Chief Minister is the Member of Parliament, only 1023 Minorities are given pensions and no Muslim was included in that figure. Sir, the Minorities include, Christians, Sikhs and others are there.

6.45 సా.

Sir, I am talking about February month. In Hyderabad, only 7240 minorities have been given pension. In Medak district, only 1365 minorities have been given pension. In Mahabunagar, only 2146 minorities have been given pension and in Ranga Reddy, only 3414 muslims have been given pension. I have said 1.43 but after you said 2 lakh pension, I went and got the details from the website. Sir, I said 1.43 but the Website says only 1%. If I am pointing out these figures it is not for myself. It is for the Government to get a good name. I would like to request the Hon'ble Chief Minister through you to please do not trust the people who give you the information. Action should be taken against those officials who have misled my leader of the House. They have misled my leader of the House and he was forced to say that my figures are wrong. Sir, I try my best that whenever I come to this House, I should come with information. I am not a person who come without study. I come to the House with study and with proper information. If I do not have any information, I would prefer to shut my mouth and keep quite and not to say a word and, if I am wrong, I always say that I may be subject to correction. I do not feel embarrassed or shy from tendering an apology if I am wrong at any point of time with my words, with my speeches, with my figures, I would be very generous in coming forward and saying "I apology and I am sorry for

వి.ఐపీలు చాలా మంది నా నియోజకవర్గంలోనే ఉంటున్నారు. ఒక 10 టి.వి ఛానల్ తప్ప అన్ని ఎలక్ట్రానిక్ మీడియాలు నా నియోజకవర్గంలోనే ఉన్నాయి.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు: అధ్యక్షా, సభ ఎంత సీరియస్‌గా నడుస్తున్నా అప్పుడప్పుడు జోకులు కూడా వేసుకోవాలి. సభ్యులు రామచంద్రారెడ్డి గారి నియోజకవర్గంలో ఇద్దరు ముఖ్యమంత్రులు, గవర్నర్ గారు, హైకోర్టు ఛీఫ్ జస్టిస్ ఉంటారు కాబట్టివారు చాలా పవర్‌ఫుల్ ఎమ్మెల్యే. అందువల్ల సభ్యులు ఎవరూ వారి జోలికి మాత్రం వెళ్లకండయ్యా.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి: అధ్యక్షా, G.O.No.59 ప్రకారం రాజ్‌భవన్ ముందున్న మక్తాలో పేద ప్రజలు, ముఖ్యంగా మైనారిటీలు గత 60, 70 సంవత్సరాల క్రితం స్థలాలు డబ్బులు పెట్టి కొన్నారు. ఆ రోజుల్లో అదే డబ్బులతో జూబిలీహిల్స్‌లోనో, బంజారాహిల్స్‌లోనే స్థలాలు కొనుగోలు చేసి ఉంటే దానికి వంద రెట్లు ఎక్కువ ల్యాండ్ వచ్చేది కానీ అప్పుడు వారు సిటీలో ఉండాలనే ఉద్ధేశంతో ఆ స్థలాలను కొన్నారు. ఇప్పుడు అవే భూములను సిఖం భూమి అని, సర్‌ప్లస్ ల్యాండ్ అని అంటే వాటిని రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి ప్రభుత్వం బంజారాహిల్స్‌లో ఉన్న ధరను నిర్ణయించడం చాలా అన్యాయం. అదే విధంగా జూబిలీహిల్స్ పక్కన ఉన్న 18 స్లమ్స్ విషయంలో G.O.No.59 కింద జూబిలీహిల్స్ రేట్లు ఫిక్స్ చేస్తే ఎలాగండీ? దీని వలన పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను ప్రార్థిస్తున్నాను. కేవలం 40, 50 గజాలలో గత 30 సంవత్సరాల క్రితం ఉన్న కొద్ది పాటి స్థలంలోనే మూడంతస్తులు, నాలుగంతస్తుల ఇండ్లు కట్టుకున్న పేదప్రజలు కొద్దిపాటి పోర్షన్‌ను అద్దెకు ఇచ్చుకుంటే అటువంటి చోటికి ఎమ్మార్వో గారు, ఆర్డీవో గారు వెళ్లి ఆ ఇంటికి అద్దె ఎంత వస్తున్నది, యజమాని నెలసరి జీతమెంత, ఒకవేళ ఒక పోర్షన్ అద్దె నెలకు రూ.3,000 అయితే సంవత్సరానికి రూ.36,000 అవుతుంది, అద్దె నెలకు రూ.15,000 వస్తుంది అంటే సంవత్సరానికి రూ. 1,80,000 అవుతుంది, మొత్తం ఆదాయం సంవత్సరానికి రూ. 2,16,000/- అవుతుంది కాబట్టి ఆ ఇంటికి రెంగ్యులరైజేషన్ కింద అంత మొత్తాన్ని ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాలని అంటున్నారు. జూబ్లీహిల్స్‌లో ఉన్న రేటును పక్కనే ఉన్న మురికివాడలకు వర్తింపజేయడం సరైన పద్ధతి కాదు. దయచేసి ఆ విధంగా చేయకండి. మన తెలంగాణ మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం కాబట్టి ముఖ్యమంత్రి గారి ఆశయం తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చాలని ఉన్నది కాబట్టి పవర్‌తో సహా అన్ని విషయాల గురించి కూలంకషంగా చెప్పారు.

**7.00 రా.** కొత్త సెక్రటేరియట్‌ను, కొత్త, కొత్త భవనాలను కడుతామని అంటున్నారు. పేద ప్రజల గురించి దయ చేసి ఆలోచించాలని కోరుతున్నాను. 40-50 గజాల భూమిలో ఉన్న పేద ప్రజలు, సర్‌ప్లస్ ల్యాండ్‌ను కొనుగోలు చేసిన వాళ్లు, గాయత్రి హిల్స్‌లో సర్‌ప్లస్ ల్యాండ్‌ను జి.పి.ఏ చేసుకొని ఇండ్లను కట్టుకొని గత 30 సంవత్సరాలుగా ఉంటున్నారు. వాళ్లకు జూబ్లీహిల్స్, బంజారా హిల్స్‌లో ఉన్న రేట్ల ప్రకారం చెల్లించాలంటే వారు ఏరకంగా కట్టగల్గుతారు. కావున, ముఖ్యమంత్రి గారు పేద ప్రజల విషయంలో ప్రత్యేకమైన exemption ను ఇచ్చి వాళ్లను ఆదుకోవాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఉపన్యాసాన్ని లెంథీగా రెండు, మూడు ప్రశ్నలు అడగకుండా, ఒక ప్రశ్నను అడగండి. దానికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడానికి తయారుగా ఉన్నారు. ఇప్పటికే సమయం రాత్రి 7.00 అయ్యింది. ఒక నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి: పెండింగ్‌లో ఉన్నటువంటి నెట్టెంపాడు, కల్వకుర్తి, దేవాదుల, భీమా, కోయిల్‌సాగర్, srlc రెండో దశ, ప్రాణహిత-చేవెళ్ల, ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో....

మిస్టర్ స్పీకర్: ఆ విషయం రిపీట్ అయ్యింది.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి: మున్సిపల్ టాక్స్ విషయంలో అక్బరుద్దీన్ ఓవైసి గారు మాట్లాడిన సందర్భంలో టాక్స్‌లు అడగొద్దా? టాక్స్‌లు వసూలు చేయకూడదా? అని ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని కమర్షియల్ యాక్టివిటీస్ చేస్తున్న 56లక్షల ఎలక్ట్రిసిటి బిల్లుల విషయంలో కమర్షియల్ టాక్స్‌ను వసూలు చేయాలని ఆలోచిస్తున్న జి.హెచ్.ఎమ్.సి విషయంలో '' ఎవరైతే 40-50 గజాల స్థలాల ఇండ్లల్లో ఉంటు చిన్న చిన్న 6 * 6 షటర్లు వేసుకొని, చెప్పులు కుట్టుకునే వారికి, చెరుకు రసాలు మొదలైనవి పెట్టుకొని జీవనం గడిపే చిన్న చిన్న కుటుంబాలకు exemption ఇవ్వాలని మా ప్రార్థన. హోటల్స్‌కు, పెద్దపెద్ద కమర్షియల్ వ్యాపారాలు చేసే వారిని అడగవద్దని మేము కోరడం లేదు. గతంలో కార్పోరేషన్ ద్వారా రూ.5వేల కోట్ల చేస్తామన్న సందర్భంలో మేము కూడా ఆ విధంగ చేయాలన్నాము. ముంబాయి వలె రూ.20వేల కోట్ల రూపాయలు చేయాలంటే ముంబాయి మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎడ్యుకేషన్, వాటర్, ట్రాన్స్‌పోర్ట్, విద్యుత్ మొదలైన విభాగాలున్నాయి. వీటన్నింటిని కలుపుకొని ముంబాయి మున్సిపల్

కార్పోరేషన్ ఉన్నది. ఆ దిశగా మీరు చేయండి. ఆ దిశగా వసూలు చేస్తామనే విషయంలో మేము ఏమీ అభ్యంతరం చెప్పడం లేదు. సింగరేణి కాలరీస్ వర్కర్లకు రూ.25 వేలను అడ్వాన్స్‌గా ..................... .

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్: రామ చంద్రా రెడ్డి గారు మీరు దయచేసి కూర్చోండి. మీ అనుమానాన్ని ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేస్తారు.

(అంతరాయం)

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, రాష్ట్రంలో 30-40 సంవత్సరాలుగా పోడు వ్యవసాయాన్ని చేస్తున్న గిరిజనులు ఈ రోజు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులను పోలీసులు, ఫారెస్టు సిబ్బంది అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ మధ్యన భూముల సరిహద్దుల విషయంలో రైతులకు, ఫారెస్టు సిబ్బందితో కూడా అనేక తగాదాలు వస్తున్నాయి. ప్రభుత్వం ' రుణమాఫీ' విషయంలో తగు చర్యలు తీసుకున్న విధంగానే, గత 30-40 సంవత్సరాలుగా ఈ పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు రక్షణ కల్పించే విషయంలో ముఖ్యమంత్రి గారు ఒక స్పష్టమైన హామిని ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంపై సభ్యులు మాట్లాడిన అనేక అంశాలపైన ముఖ్యమంత్రి గారు స్పష్టత ఇచ్చినందుకు వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ' గిరిజన విశ్వ విద్యాలయం ' గురించి కూడా గవర్నర్ ప్రసంగంలో చెప్పడం జరిగింది. కావున, ఈ విషయంలో వివరణ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, మిత్రులు రామ చంద్రా రెడ్డి గారు రాజ్ భవన్ మక్తా గురించి, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్‌లో ఉండే స్లమ్స్ విషయం గురించి చెప్పారు. రామ చంద్రా రెడ్డి గారు ఇందులో రెండు విషయాలు వస్తాయి. ఇది నగర శాసన సభ్యులందరికి సంబంధించిన అంశం. ఒకటి కబ్జాలు పెట్టినంటివంటివి, ఇండ్లు, గుడిసెలు కట్టు కున్నటువంటి విషయం. అనేక ప్రాంతాల్లో (FTL) ఫుల్ ట్యాంక్ లెవల్‌లో ఉన్నవి కొన్ని ఉన్నాయి. ప్రస్తుతం చెరువులు, కుంటలు మాయమై పోయి ఇళ్లే ఉన్నాయి. చెరువులు, కుంట శిఖాల్లో కట్టినవి కొన్ని ఉన్నాయి. అదే విధంగా నాలాల మీద కట్టిన ఇళ్లు కూడా కొన్ని ఉన్నాయి. కొన్నింటికి ఏ సమస్యలు లేకుండా ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిన్ననే మాట్లాడటం జరిగింది. జిల్లాల్లో ఈ సమస్య అంత పెద్దగా ఉండదు. అక్కడ సమస్య తక్కువగా ఉంటుంది. కావున, ఈ విషయంలో ప్రభుత్వం చేసేటువంటి పని ఏమనగా ఆ ఆయా ను మార్చి, ల్యాండ్ క్లాసిఫికేషన్‌ను మార్చి వాళ్లకు పట్టాలు ఇవ్వవలిసి ఉంటుంది. ఆ విషయాన్ని తప్పకుండా చేద్దాం. ప్రభుత్వానికి, అధికారులకు కూడా ఈ విషయంపై పూర్తి స్థాయిలో క్లారిటి వచ్చే విధంగా తక్కువ సమయంలో పదిహేను, ఇరవై 20 నిమిషాలు పాటు చర్చించేకోవడానికి వీలుగా స్పీకర్ గారిని రిక్వెస్ట్ చేసి ఈ అంశాన్ని ఎజెండాలో పెట్టుకుందాం. ఈ విషయం శాసన సభ సభ్యులందరికి సంబంధించినది కాదు. జిల్లాల్లో ఉండే శాసన సభ్యులు వాళ్లకు కూడా ఏమైన సమస్యలు ఉంటే చెప్పుకుంటారు. రెవిన్యూ మినిస్టర్ గారికి కూడా ఈ అంశం గురించి రిక్వెస్ట్ చేస్తాను. జీ.ఒ. నెంబరు. 58, జీ.ఒ. నెంబరు. 59 కు సంబంధించిన పట్టా సర్టిఫికెట్లు 4లక్షల పైచిలుకు ఉన్నాయి. ఇది చాలా పెద్ద సంఖ్యే. ఎంత తొందరగా మొదలు పెడితే మనకే అంత మంచి పేరు వస్తుంది. ఎవరి నియోజకవర్గాల్లో వాళ్లు పంపిణి చేసుకుంటారు. శాసనసభలో కూడా 10 నిమిషాలు చర్చిద్దాం. ఫైనల్‌గా లాంచ్ చేయబోయే ముందు శాసన సభ్యుల సమావేశాన్ని కూడా పిలుస్తాను. ఫస్ట్ ఫేజులో వివాదం లేకుండా ఇచ్చేవన్ని కూడా తొందరతొందరగా ఇచ్చేద్దాం. వివాదం ఉన్నవాటి విషయంలో అధికారులకు కూడా వారం రోజులో, 10 రోజులో, కొంత సమయాన్ని కూడా ఇవ్వాలి. చట్టం మార్చకుండా అలా చేయడం సాధ్యం కాదు. చట్టం అనగా కన్వర్షన్‌ను చేయకపోతే వాళ్లు కూడా ఇవ్వలేరు. అధికారులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకునే ప్రమాదం ఉన్నది. ఆ విధంగా ఆలోచన చేసుకుని పని చేద్దాం. అందరికి కూడా నెల, రెండు నెలల సమయంలోనే వచ్చే విధంగా చర్యలు తీసుకుందాం. రాజ్ భవన్ మక్తా విషయంలో రాంచంద్రా రెడ్డి గారు చెప్పినదాంట్లో ఎఫ్‌టిల్ వివాదం ఉన్నది. వాస్తవానికి కొంత మేరకు FTL లో లేదు. రైలు పట్టాలకు ఇవతల ఉండేది FTL కాదు.

(అంతరాయం)

వాటి విషయంలో కూడా చేయాలనుకుంటే వాటిని justify చేసి చేయాలి. ఏవిధంగా justify చేయాలనేది విచారించుకుందాం. ఇప్పుడు అక్కడ బస్తీ అయ్యింది, రెండు మూడు అంతస్థుల భవనాలను కూడా నిర్మించుకున్నారు. వారికి కూడా పట్టాలు ఇవ్వాలిసిందే. ఇవ్వకుండా ఉండటం ధర్మం కాదు. అందరం కలిసి కూర్చుని సమస్యను ఏవిధంగా పరిష్కారం చేయాలో ఆలోచించి ఆ విధంగా చేద్దాం. రేటు విషయం గురించి కూడా రాంచంద్రా రెడ్డి

గారు చెప్పారు. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్ సొసైటి, బంజారాహిల్స్ స్లమ్స్ మొదలైన వాటి విషయంలో భూమికి గవర్నమెంట్ రిజిస్ట్రేషన్ ధరలో 10 శాతం మాత్రమే పెట్టడం జరిగింది. That is just nothing. అది పెద్ద వాల్యుయే కాదు. అది కూడా వాళ్లకి పట్టా ఇవ్వాల్సినందున పెట్టడం జరిగింది. 125 గజాలలోపు ఉన్నట్లయితే ఆ రేటు కూడా ఉండదు. కేవలం 125 గజాలు దాటితేనే ఆ రేటు ఉంటుంది. ఆ విషయంలో కుడా ఏమీ ఉన్నదో మనం వాస్తవంగా ఆలోచన చేసుకుందాము. అయినప్పటికి ఏమైనా సమస్య ఉంటే, శాసనసభ సమావేశాల తరువాత నేను పర్యటించాలను కుంటున్నాను. కావున, అవసరమయితే నేనే మీ నియోజకవర్గాలకు వస్తాను. బండారు దత్తాత్రేయ గారిని కూడా పిలుద్దాం. వారి కూడా దానిలో సభ్యులుగా ఉన్నారు. నగర మంత్రులను, రెవిన్యూ మినిస్టర్‌ను కూడా పిలుద్దాం. అక్కడే అందరం కూర్చోని then and there నిర్ణయాన్ని తీసుకొని పని చేద్దాం. మొదటగా ఎటువంటి సమస్యలు లేని భూముల విషయంలో ఈజీగా ఇచ్చే వాటిని మొదటగా పరిష్కారం చేద్దాం. మిగతా వాటి విషయంలో on the spot enquiry చేసి మనమే అధికారులతో కలిసి ఆ పట్టాలు ఇచ్చే కార్యక్రమం చేద్దాం. సున్నం రాజయ్య గారు పోడు వ్యవసాయం గురించి అడిగిన విషయంలో '' అధికారులైన, ప్రజాప్రతినిధులైన, మనమైన రైతులకు స్పష్టంగా ఒక నిజాన్ని తెలియజేయాలని, లేని పక్షంలోమనము తప్పు చేసిన వాళ్లము అవుతాము. రైతులు కూడా పోలీసుల భారిన పడి అనేక ఇబ్బందులకు గురికావల్సిన ప్రమాదం ఉన్నది. ఫారెస్టు ల్యాండుకు పట్టాలిచ్చే అధికారం మనకు లేదు. ఫారెస్టుకు అనుకూలంగా ఉండే పండ్ల తోటలు, ఇతర పంటలు పెట్టుకునే విషయంలో కొంతమందికి ROFR పట్టాలు ఇవ్వడం జరిగింది. అంతే కానీ, ఆ భూములు వారి సొంతం కాదు. మాములు పట్టాలాగా ROFR పట్టా ఉండదు. ఆ చట్టం కూడా కేంద్రం చేతిలో ఉంది. ROFR కింద పట్టాలు ఇవ్వబడిన వాళ్లందరికి కూడా ప్రభుత్వం రక్షణ ఇస్తుంది. మీ ఖమ్మం జిల్లాలో ఈ సమస్య అధికంగా ఉంది. ఛత్తీస్‌ఘఢ్ నుంచి కూడా గొత్తికోయలు వాళ్లు వచ్చి కొంత భూమిని ఆక్రమిస్తున్నారు. ఈవిధంగా అడవులను నాశనం చేస్తే అడువుల ఉనికికే ప్రమాధం కలుగుతుంది. ఎంతవరకు ROFR పట్టాలిచ్చారో అంతవరకు పరీక్ష చేయమని చెబుదాం . ఆ తరువాత ఒక్క ఇంచు భూమిని కూడా ఏ ఒక్కరు ఆక్రమించకుండా బాధ్యత వహించాలి. ప్రభుత్వం కఠినంగా ఉంటుంది. చట్టాలు ఎన్‌ఫోర్స్ అవుతాయి. నిర్ధాక్షిణ్యంగానే వ్యవహరించడం జరుగుతుంది. ఈ సమాచారాన్ని మనం స్పష్టంగా ఇవ్వకపోయినట్లయితే అడవులు ఉండే పరిస్థితే ఉండదు. అడవులు ఉండాలంటే మనం ఖచ్చితంగానే ఉండాలి. ఇవ్వబడ్డ హక్కులను కాపాడాలి. ఇంతకుముందే ఆక్రమించుకున్న వాళ్లని రక్షించాలి. కొత్తగా ఎటువంటి ఆక్రమణ జరగకుండా కాపాడాలి. ఆ విధంగా మనం పని చేద్దాం. చివరిగా, పాయం వెంకటేశ్వర్లు గారడిగిన గిరిజన యూనివర్సిటి విషయానికి వస్తే గతంలో కేంద్ర ప్రభుత్వం ఉద్యానవన విశ్వ విద్యాలయం కోసం కొంత డబ్బును పెట్టింది. మెదక్ జిల్లాలో భూమిని కూడా అప్పగించడం జరిగింది. ఈసారి కూడా బడ్జెట్‌లో గిరిజన యూనివర్సిటి గురించి చెప్పడం జరిగింది. ఆ యూనివర్సిటి కొరకు కొంత డబ్బును కూడా కేటాయించినట్లున్నారు. 'గిరిజన యూనివర్సిటి' విషయంలో గిరిజన ఎమ్మెల్యేలందరితో కలిసి మాట్లాడాలనుకున్నాం. ' గిరిజన యూనివర్సిటి ' ని ఎక్కడో మారు మూల ప్రాంతంలో ఏర్పాటు చేస్తే సరిగ్గా నడుస్తదా? లేదా? ప్రొఫెసర్‌లు వస్తారా? లేదా అనే సమస్యలున్నాయి. గిరిజన ఎమ్మెల్యేలందరిని కలుద్దామని ఆరోజు చెప్పడం జరిగింది. గిరిజన ఎమ్మెల్యేలతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసుకుందాం. ఆ సమావేశంలో అందరికి అమోదయోగ్యమైన నిర్ణయం తీసుకొని అందరికి అమోదయోగ్యమైన ప్రాంతంలోనే యూనివర్సిటిని ఏర్పాటు చేసుకుందాం. సభ్యులు అడిగిన విషయాలన్నింటికి వివరణను ఇచ్చాను. ఇప్పుడు మాకు క్యాబినెట్ సమావేశం ఉన్నది. రేపు ఉదయాన్నే బడ్జెట్ కూడా ఉన్నది. సభా సంప్కారం ప్రకారం గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదములు తెలియజేసే తీర్మానాన్ని ఏకగ్రీవంగా పాస్ చేసినట్లయితే నేను ధన్యవాదములు తెలియజేస్తానని గౌరవ సభ్యులందరికి మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: There are 11 amendments to the motion of thanks on Governor's Address and they are before the House.

I shall now put the amendments 1 to 11 to vote.

The question is:

" that the following may be added at the end….

It is however, regretted that no mention has been made about the prevailing severe drought conditions, continuing farmers' suicides and implementation of contingency plan to alleviate the ill effects on farm dependent population and on the state's economy.

It is however, regretted that no mention has been made about establishment of an institution

for monitoring the promises made by the Ministers from time to time.

It is however regretted that no mention has been made about the action taken and the time frame to regularize the services of temporary, contract and outsourced workers in the state.

It is however, regretted that no mention has been made about the steps being taken to formulate and implement sub plan for village artisans, minorities and handicapped.

It is however, regretted that no mention has been made about the filling of tanks from projects like AMR Project, NS Left Canal, Jurala, Bhima, etc, to alleviate the ill effects of drought in the state.

It is however, regretted that no mention has been made about sharing of the results of Samagra Kutumba Survey with the Hon'ble Members of the State Legislature.

It is however, regretted that no mention has been made about action plan for revival of closed and sick industries in the state.

It is however, regretted that no mention has been made about the steps taken to formulate Youth and Cultural Policy for the state.

It is however, regretted that no mention has been made about the steps proposed to provide social reservations in the private sector.

It is however, regretted that no mention has been made for providing employment to the unemployed in the rural areas and to augment income to the farm dependants.

It is however, regretted that no mention has been made about steps proposed to provide timely treatment to the sick tribals by improving the functioning of Government Hospitals and regulating private Hospitals".

(PAUSE)

The motion was negatived and the amendments were lost.

MR.SPEAKER: The question is that the following motion moved by Sri Aroori Ramesh is before the House.

"That an address be presented to the Governor as follows: That the Members of Telangana Legislative Assembly assembled in the 3rd Session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to the Members of Telangana Legislative Assembly on 7.3.2015."

(PAUSE)

The motion was adopted.

The House is adjourned to meet again at 10.00 am tomorrow for presentation of Budget.

(The House then adjourned at 7.15 pm to meet again at 10.00 am on 11.03.2015)